మీ సమస్యను
మీడియాకు చెప్పాలని ఉందా?
M.V.S.G.TILAK M.Sc., B.Ed.
Uttarandra Regional Bureau Chief
MANAM daily paper AP & TG
journalist.tilak03@gmail.com
Whatsapp : 9494524365
Please send ur news items,
we will publish it on our platform.
manamepaper.com
సంప్రదించండి

మనం
జనం కోసం అక్షర యజ్ఞం...
ఉమ్మడి
ఉత్తరాంధ్ర జిల్లాలు
గురువారం | 07 | మే | 2026 | పేజీలు : 12

# పేదలకు అండగా సీఎం సహాయ నిధి : మంత్రి గుమ్మిడి



**పార్వతీపురం , మే 06 ( మనం న్యూస్ ) :** అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి కొండంత అండగా నిలుస్తుందని రాష్ట్ర మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. బుధవారం సాలూరులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె ఐదుగురు లబ్ధిదారులకు సంబంధించి 3,30,163 విలువైన చెక్కులను పంపిణీ చేశారు.

**మండలాల వారీగా లబ్ధిదారులు**

సాలూరు టౌన్: 3వ వార్డుకు చెందిన వంగపండు ఈశ్వరమ్మకు 72,154, 1వ వార్డుకు చెందిన రెడ్డి రామారావుకు 41,896 మంజూరయ్యాయి. పాచిపెంట మండలం: కొనవలసకు చెందిన గుణపు సూర్యనారాయణకు ?55,934 అందజేశారు. మెంటాడ మండలం: ఆగురు గ్రామానికి చెందిన గొర్లె అప్పారావుకు ?66,758 లబ్ధి చేకూరింది. సాలూరు మండలం: బోరబండకు చెందిన చింతల సురిడమ్మాకు ?51,551 చెక్కును అందించారు. మక్కువ మండలం: వెంకంపేట గ్రామానికి చెందిన బలగ ఈశ్వరరావుకు ?41,870 ఆర్థిక సాయం అందింది. మంత్రి స్వయంగా లబ్ధిదారులకు చెక్కులను అందజేస్తూ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.

**పేదల సంక్షేమమే ఈ ప్రభుత్వం**

ఈ సందర్భంగా మంత్రి సంధ్యారాణి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని స్పష్టం చేశారు. "కష్టకాలంలో ఉన్న ప్రతి పౌరుడికి ప్రభుత్వం అండగా ఉంటుంది. ప్రజల ఆరోగ్య భద్రత కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోంది" అని ఆమె పేర్కొన్నారు. తమకు ఆర్థిక సహాయం అందించి ఆదుకున్నందుకు లబ్ధిదారులు ఈ సందర్భంగా మంత్రికి, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## బాల్యం కేంద్రాలలో చిన్నారుల ఉచిత విద్యకు అడ్మిషన్లు ప్రారంభం

**- 03 నుంచి 05 సంవత్సరాల చిన్నారులను బాల్యం విద్యా కేంద్రాల్లో చేర్పించండి : జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్**


2వ పేజీలో

**విశాఖపట్నం , మే 06 ( మనం న్యూస్ ) :** మహా విశాఖ నగరంలో గల బాల్యం విద్యా కేంద్రాలలో చిన్నారుల ఉచిత విద్యకు అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని, 03 నుంచి 05 సంవత్సారాల వయస్సు గల విదార్థినీ విద్యార్థులను బాల్యం విద్యా కేంద్రాల్లో చేర్పించేందుకు తల్లిదండ్రులకు అవగాహన పరిచి అడ్మిషన్ల నమోదు సంఖ్య పెంచేలా కృషి చేయాలని,విద్యా కేంద్రాల్లో బాల్యం విద్యార్థినీ విద్యార్థులను ప్రాథమిక విద్యకు సంసిద్ధం చేసేలా వినూత్నమైన పద్ధతిలో సృజనాత్మకత కలిగేలా బాల్యం అధ్యాపకులు విద్యా బోధన చేపట్టాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ బాల్యం విద్యా కేంద్రాల ప్రాజెక్ట్ అధికారి కి, అధ్యాపకులకు ఆదేశించారు. బుధవారం జీవీఎంసీ కమీషనర్ కార్యాలయంలో జరిగిన 2026-2027 విద్యా సంవత్సరంనకు గానూ బాల్యం విద్యా కేంద్రాల్లో 03 నుంచి 05 సంవత్సారాల వయసు గల విదార్థిని విద్యార్థుల ఉచిత విద్యకు అడ్మిషన్లను ప్రారంభానికి సర్వే నిర్వహించేందుకుగాను పూర్తి సమాచారంతో కూడిన అవగాహన పరమైన "కరపత్రం" , "సోషల్ మీడియా పోస్టర్" లను కమిషనర్ విడు దల చేశారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ ఈ సర్వే ద్వారా విశాఖ నగర పాలక సంస్థ పరిధిలో అంగన్వాడి కేంద్రాలు లేని ప్రాంతాలలో దారిద్య రేఖ కు దిగువన ఉన్న కుటుంభా లలో నివసిస్తున్న 03 నుంచి 05 సంవత్సారాల వయస్సు గల

## తమిళనాడు రాజకీయాల్లో సంచలనం..!!

**- విజయ్‌కు గవర్నర్ ఝలక్**
**- ప్రభుత్వం ఏర్పాటు నిలిపివేత**
**- నాటకీయంగా మారిన పరిణామాలు**


2వ పేజీలో

**చెన్నై , మే 06 ( మనం న్యూస్ ) స్పెషల్ డెస్క్ :** తమిళనాడు రాజకీయాలు ఒక్కసారిగా ఉత్కంఠభరిత మలుపు తిరిగాయి. తమిళగ వెట్రి కజగం (టీవీకే) అధినేత విజయ్ ప్రభుత్వం ఏర్పాటు దిశగా వేగంగా కదిలిన వేళ, గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్ తీసుకున్న నిర్ణయం రాజకీయ వర్గాల్లో సంచలనం సృష్టించింది. మెజారిటీపై స్పష్టత లేకపోవడంతో కొత్త ప్రభుత్వం ఏర్పాటు

## భూ సమస్యపై గ్రామస్థులతో ఐటిడిఏ పీఓ ఆదిత్య వర్మ సమీక్ష పీఎం జన్మన్ పనులు పరిశీలన


2వ పేజీలో

**చింతపల్లి , మే 06 ( మనం న్యూస్ ) :** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండలం లంబసింగి ప్రాంతంలో ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి ఆదిత్య వర్మ బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా పీఎం జన్మన్ పథకం కింద జరుగు తున్న అభివృద్ధి పనులను, అలాగే గిరిజన సంక్షేమ ఆశ్రమ

# తమిళనాడు రాజకీయాల్లో సంచలనం..!!

**ఒకటి తరువాయి** చేసేందుకు గవర్నర్ అనుమతి నిరాకరించడం రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. వివరాల్లోకి వెళితే, అసెంబ్లీలో ప్రభుత్వం ఏర్పాటు చేయాలంటే అవసరమైన మెజారిటీ సంఖ్య 118. అయితే టీవీకే పార్టీ తరఫున విజయ్ ఇప్పటివరకు కేవలం 112 మంది ఎమ్మెల్యేల మద్దతును మాత్రమే చూపించగలిగారు. మిగిలిన ఆరు మంది ఎమ్మెల్యేల మద్దతు విషయంపై సమర్పించిన వివరాలు గవర్నర్‌ను సంతృప్తి పరచలేకపోయినట్లు రాజ్‌భవన్ వర్గాలు తెలిపాయి. దీంతో ప్రభుత్వం ఏర్పాటు ప్రక్రియను తాత్కాలికంగా నిలిపివేస్తూ గవర్నర్ నిర్ణయం తీసుకున్నారు. ఇదిలా ఉండగా, రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. టీవీకేకు కీలక మద్దతు లభిస్తుందని భావించిన ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్, ఎడమపక్ష పార్టీలు స్పష్టంగా వెనక్కి తగ్గాయి. తాము డీఎంకే కూటమిలోనే కొనసాగుతామని ప్రకటించడం విజయ్‌కు పెద్ద ఎదురుదెబ్బగా మారింది. ఈ పార్టీలకు చెందిన ఎమ్మెల్యేల సంఖ్య తక్కువగా ఉన్నప్పటికీ, ప్రభుత్వం ఏర్పాటు దిశలో అవి కీలక పాత్ర పోషించే అవకాశముంది. మరోవైపు డీఎంకే మిత్రపక్షమైన వీసీకే పార్టీ మాత్రం ఇంకా తన నిర్ణయాన్ని వెల్లడించలేదు. వీసీకే వైఖరి ఇప్పుడు అత్యంత కీలకంగా మారింది. వారి మద్దతు ఉంటేనే టీవీకేకు కొంత ఊరట లభించే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో రాజకీయ చర్చలు వేడెక్కాయి. విజయ్ తదుపరి వ్యూహం ఏమిటి? మిగిలిన మద్దతును ఎలా సమీకరించుకుంటారు? గవర్నర్ మళ్లీ అవకాశమిస్తారా? అనే ప్రశ్నలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. రానున్న రోజుల్లో తమిళనాడు రాజకీయాల్లో మరిన్ని కీలక పరిణామాలు చోటుచేసుకునే అవకాశాలు కనిపిస్తున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు.

## బాల్యం కేంద్రాలలో చిన్నారుల ఉచిత విద్యకు అడ్మిషన్లు ప్రారంభం

**ఒకటి తరువాయి** విదార్థిని విద్యార్థులకు విలువలతో కూడిన నాణ్యమయిన ఉచిత పూర్వ ప్రాథమిక విద్య అందించేందుకు గాను ఈ సర్వే చేపట్టడం జరుగుతుందని, ప్రైవేటు కాన్వెంట్ లలో ఫీజులు చెల్లించలేని తల్లి తండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమీషనర్ తెలిపారు. 2026 -- 2027 విద్యా సంవత్సరంనకు గాను బాల్యం విద్యా కేంద్రాలలో నమోదుశాతం పెరిగే విధంగా ఈ వేసవి సెలవులలో తగు ప్రణాళికలు చేయాలని ఆదేశించారు. అంతేగాక బాల్యం విద్యా కేంద్రాలలో ఉన్నతమయిన పూర్వ ప్రాథమిక విద్య అందిస్తూ తద్వారా ప్రభుత్వ పాఠశాలలో మొదటి తరగతి యందు నమోదు శాతం పెరగాలని ఆదేశించారు.తక్కువ ఖర్చుతో విద్యార్థులకు ఉత్తమమయిన, ఆకర్షితమైన పూర్వ ప్రాథమిక విద్యను అందిచే విధంగా బాల్యం విద్యా కేంద్రాలు ముఖ్య ఉద్దేశ్యం గా తల్లి తండ్రుల అందరికి తెలియజేయాలన్నారు. 3 నుచి 5 సంవత్సరాల విద్యార్థులకు పూర్వ ప్రాథమిక విద్య పై సృజనాత్మకత పెరిగే విధముగా విద్యా బోదన చేపట్టాలని బాల్యం అధ్యాపకులకు తెలియపరుస్తూ, బాల్యం విద్యార్థినీ విద్యార్థులను భావి పౌరులుగా తీర్చిదిద్దే విధంగా విద్యను బోధించేలా తగు చర్యలు చేపట్టాలని బాల్యం ప్రాజెక్ట్ అధికారి హెచ్. శంకర్రావుకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ అదనపు కమీషనర్ ఎస్.ఎస్, వర్మ , ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ ఆవుపాటి మోహన్ కుమార్, బాల్యం విద్యా కేంద్రాలలో పనిచేసే బాల్యం అధ్యాపకులు, బాల్యం సూపర్ వైజర్స్ పాల్గొన్నారు.

## సమన్వయంతో లక్ష్యాలు సాధించాలి : ఐటీడీఏ పీఓ ఆర్.వైశాలి

**పార్వతీపురం , మే 06 ( మనం న్యూస్ ) :** గిరిజన ప్రాంతాల అభివృద్ధిలో భాగంగా వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు సమన్వయంతో పనిచేసి లక్ష్యాలను సాధించాలని ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారిణి ఆర్.వైశాలి ఆదేశించారు. బుధవారం తన ఛాంబర్‌లో సంబ ంధిత శాఖల జిల్లా అధికారులతో ఆమె ప్రత్యేక సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పీఓ మాట్లా డుతూ.. గిరిజన రైతులకు, లబ్ధిదారులకు అందాల్సిన సామా గ్రి, విత్తనాలు, మరియు ఇతర పరికరాల సేకరణలో ఎటు వంటి జాప్యం జరగకూడదని స్పష్టం చేశారు. ప్రభుత్వ నిబంధ నల ప్రకారం నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ సకాలంలో కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయా లని సూచించారు. గిరిజన రైతులకు అవసర మైన విత్తనాలు, ఎరువుల లభ్యతపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులను ఆదేశించారు. ఐటీడిఏ పరిధిలో యూనిట్ల గ్రౌండింగ్ ప్రక్రియను వేగవంతం చేసి, లబ్ధిదారులకు అవసరమైన పరికరాలను వెంటనే అందజే యాలని పశుసంవర్ధక, మత్స్య శాఖ అధికారు లకు దిశా నిర్దేశం చేశారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి లక్ష్యాలను సకాలంలో చేరుకోవాలని పిలుపునిచ్చారు.

# ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలకు పక్కా ఏర్పాట్లు

## కేంద్రాల్లో సీసీ కెమెరాల ఏర్పాట్లు : జిల్లా రెవిన్యూ అధికారి కె హేమలత

**పార్వతీపురం , మే 06 ( మనం న్యూస్ ) :** జిల్లాలో మే 21 నుంచి జరగనున్న ఇంటర్మీడియట్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలను పారదర్శకంగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం చేపట్టిన ఏర్పాట్లపై జిల్లా రెవిన్యూ అధికారి కె హేమలత సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం. జిల్లాలోని మొత్తం 16 పరీక్షా కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు, 144 సెక్షన్ అమలులో ఉంటుంది. పరీక్షలు జరిగే సమయంలో కేంద్రాల సమీపంలోని జిరాక్స్ సెంటర్లు తప్పనిసరిగా మూసివేయాలని ఆదేశించారు. ప్రశ్నపత్రాలను జిల్లాలోని 13 పోలీస్ స్టేషన్లలో భద్రపరిచారు. పరీక్ష ముగిసిన వెంటనే సమాధాన పత్రాలను స్పీడ్ పోస్ట్ ద్వారా పార్వతీపురం మన్యంలోని జిల్లా రిసెప్షన్ సెంటర్ కు తరలించేందుకు, జంబ్లింగ్ విధానం వల్ల విద్యార్థులు ఇబ్బంది పడకుండా ఉండేందుకు పరీక్షా సమయాలకు అనుగుణంగా ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడపెందుకు కావలసిన చర్యలు చేపట్టాలన్నారు. ఎండ తీవ్రత దృష్ట్యా పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచడంతో పాటు నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా విద్యుత్ శాఖ చర్యలు చేపట్టింది. ప్రతి కేంద్రం వద్ద ఆరోగ్య సిబ్బంది అందుబాటులో ఉంచాలన్నారు. పరీక్షా ప్రక్రియను పర్యవేక్షించేందుకు కేంద్రాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు, అతి సున్నితమైన కేంద్రాల వద్ద అదనపు బలగాలను మోహరించి, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని తహాశీల్దార్లకు, పోలీస్ అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశానికి డిఐఈఓ నాగేశ్వరావు రావు, జిల్లా



విద్యాశాఖాధికారి బ్రాహ్మజీ,జిల్లా పంచాయతీ అధికారి రవీంద్ర, డా. జగన్మోహన్, సంబంధిత శాఖల అధికారులు సిబ్బంది ఉన్నారు.

### పరీక్షా సమయాలు

మొదటి సంవత్సరం: ఉదయం 9:00 నుండి మధ్యాహ్నం 12:00 వరకు.
రెండవ సంవత్సరం : మధ్యాహ్నం 2:30 నుండి సాయంత్రం 5:30 వరకు.

### ముఖ్యమైన తేదీలు, సబ్జెక్టులు

21-05-2026 (గురువారం) పార్ట్-II: సెకండ్ లాంగ్వేజ్ పేపర్-I (తెలుగు, హిందీ, సంస్కృతం మొదలైనవి) పార్ట్-II: సెకండ్ లాంగ్వేజ్ పేపర్-II 22-05-2026 (శుక్రవారం) పార్ట్-I: ఇంగ్లీష్ పేపర్-I పార్ట్-×: ఇంగ్లీష్ పేపర్-II. 23-05-2026 (శనివారం) గణితం పేపర్-1ఏ , బోటనీ, హిస్టరీ గణితం పేపర్-2ఏ , బోటనీ పేపర్-II, హిస్టరీ పేపర్-II. 25-05-2026 (సోమవారం) గణితం పేపర్-1బి , జువాలజీ, ఫిజిక్స్ (పాత సిలబస్ వారికి మారుతుంది) గణితం పేపర్-2దీ, జువాలజీ పేపర్-II, ఎకనామిక్స్ పేపర్-II 26-05-2026 (మంగళవారం) ఫిజిక్స్ పేపర్-I, ఎకనామిక్స్ పేపర్-I ఫిజిక్స్ పేపర్-II, ఎకనామిక్స్ పేపర్-II (లేదా సివిక్స్). 28-05-2026 (గురువారం) కెమిస్ట్రీ పేపర్-I, కామర్స్, సోషియాలజీ కెమిస్ట్రీ పేపర్-II, కామర్స్ పేపర్-II, సోషియాలజీ పేపర్-II. 29-05-2026 (శుక్రవారం) పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, లాజిక్, బ్రిడ్జి కోర్సు మ్యాథ్స్. 30-05-2026 (శనివారం) కామర్స్ పేపర్-I, సోషియాలజీ పేపర్-I, ఫైన్ ఆర్ట్స్/మ్యూజిక్ ఫిజిక్స్ పేపర్-II. .01-06-2026 (సోమవారం) సివిక్స్ పేపర్-I, బ్రిడ్జి కోర్సు మ్యాథ్స్ (బై .పి .సి వారికి) మోడరన్ లాంగ్వేజ్ పేపర్-II., జాగ్రఫీ పేపర్-II. 02-06-2026 (మంగళవారం) కెమిస్ట్రీ పేపర్-I కెమిస్ట్రీ పేపర్-II. 03-06-2026 (బుధవారం) పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పేపర్-I, లాజిక్ పేపర్-I పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పేపర్-II., లాజిక్ పేపర్-II.. 04-06-2026 (గురువారం) మోడరన్ లాంగ్వేజ్ పేపర్-I, జాగ్రఫీ పేపర్-I

## సెయింట్ థామస్ లూథరన్ చర్చిలో తల్లిదండ్రులకు నివాళులర్పించిన ఎమ్మెల్యే బోనెల

**పార్వతీపురం , మే 06 ( మనం న్యూస్ ) :** పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర తన తల్లిదండ్రులు స్వర్గీయ బోనెల మార్క్, సువర్ణమ్మలకు బుధవారం కుటుంబ సభ్యులతో కలిసి ఘనంగా నివాళులు అర్పించారు. పార్వతీపురం మండలం నర్సిపురంలోని సెయింట్ థామస్ లూథరన్ చర్చికు, కుటుంబ సభ్యులుతో ఎమ్మెల్యే విజయ్ చంద్ర, స్వర్గస్తులైన తన తల్లిదండ్రుల పేరిట ప్రత్యేక ప్రార్ధనలు చేయించారు. క్రైస్తవ ప్రచారకులతో పూజలు నిర్వహించి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్ధించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ్ చంద్ర భావోద్వేగానికి లోనయ్యారు. "జన్మజన్మల పుణ్యఫలం వలన మీ గర్భాన జన్మించాము.

## భూ సమస్యపై గ్రామస్థులతో ఐటిడిఏ పీఓ ఆదిత్య వర్మ సమీక్ష పీఎం జన్మన్ పనులు పరిశీలన

**ఒకటి తరువాయి** పాఠశాలల నిర్మాణ పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనుల పురోగతి, అమలవుతున్న విధానం, మౌలిక సదుపాయాల కల్పనపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ పర్యటనలో భాగంగా లంబసింగి ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద పీఎం జన్మన్ సైట్ ఏర్పాటుకు సంబంధించి తలెత్తిన భూ సమస్యపై గ్రామస్థులతో ఐటిడిఏ పీఓ ఆదిత్య వర్మ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. స్థానికుల అభ్యంతరాలు, వినతులను విన్న ఆయన సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రతిపాదిత సైట్ పక్కనున్న భూమికి సంబంధించిన పూర్తి వివరాలను రెండు రోజుల్లోగా నివేదికగా సమర్పించాలని స్థానిక తహాశీల్దార్‌ను ఆదేశించారు. అనంతరం లంబసింగిలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించి, పీఎం జన్మన్ నిధులతో నిర్మిస్తున్న నూతన హాస్టల్ భవన పనులను ఆయన నిశితంగా పరిశీలించారు. నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని అధికారులను స్పష్టం చేశారు. గిరిజన విద్యార్థినులకు మెరుగైన విద్య, వైద్యం, మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ పర్యటనలో ఐటిడిఏ అధికారులతో పాటు ఏపీ ఎస్ఎస్ఏ అధికారి స్వామి నాయుడు, రెవెన్యూ సిబ్బంది, ట్రైబల్ వెల్ఫేర్ ఇంజనీరింగ్ విభాగ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాలు పట్టణీకరణ వైపు విఎంఆర్‌డిఏ అడుగులు

**విశాఖపట్నం , మే 06 ( మనం న్యూస్ ) :** వి.ఎం.ఆర్.డి.ఏ సమావేశమందిరంలో బుధవారం చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ అధ్యక్షతన జరిగిన అథారిటీ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. వి ఎం ఆర్ డి ఏ పరిధిలో అన్ని నియోజకవర్గాల్లో చేపడుతున్న అభివృద్ధి పనులకు కేటాయించిన నిధులు, ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనులు గురించి సమావేశంలో కూలంకుషంగా చర్చించారు. గ్రామీణ ప్రాంతాలను పట్టణీకరణ దశగా అభివృద్ధి చేసేందుకు పలు అభివృద్ధిపనులను చేపట్టే దిశగా విఎంఆర్డిఏ చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. జివిఎంసి పరిధి దాటి విఎంఆర్‌డిఏ పరిధిలో ఉన్న ప్రాంతాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, నర్సీపట్నం, విజయనగరం, చీపురుపల్లి, నెల్లిమర్ల, పాయకరావు పేట తదితర మున్సిపాలిటీల్లో మౌలిక సదుపాయాల కల్పించేందుకు ముఖ్యంగా కాలువలు, రహదార్లు, పార్క్ ల అభివృద్ధికి నిధులు కేటాయించడం జరిగిందన్నారు. గాజువాక లో స్పోర్ట్స్ విలేజ్ నిర్మాణానికి సుమారు రూ.9 కోట్లని కేటాయిస్తున్నారని వివరించారు. అదేవిధంగా ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు విశాఖ ను పర్యాటకంగా మరింత అభివృద్ధి చేసేందుకు తీసుకున్న నిర్ణయాలను వివరించారు. కైలాసగిరి పై త్రిశూల్ ను ఈ నెల 9 తేదీన ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి దారితీసే ప్రధాన రహదారుల నిర్మాణం అనుకున్న సమయానికి పూర్తి చేసేలా చర్యలు తీసుకున్నామని, అలానే ఆయా రహదారుల్లో డెకరేటివ్ విద్యుత్ స్తంభాల ఏర్పాటు, రహదారి మధ్యలో పచ్చదనం పెంపొందించటం, అవసరమైన ప్రాంతాల్లో కాలువలు నిర్మాణం కోసం






నిధులు కేటాయించామని వివరించారు. సెంట్రల్ పార్క్ ఆవరణలో యువగళం యాంటీ డ్రగ్ పార్క్ నిర్మాణం 3 నెలల్లో పూర్తి చేసేలా ప్రణాళికను సిద్ధం చేశామని వివరించారు. వి ఎం ఆర్ డి ఏ చెందిన అన్ని భూములు అన్యాక్రాంతం కాకుండా పరిరక్షణకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. మెట్రోపాలిటన్ కమిషనర్ ఎన్.తేజ్ భరత్, మాట్లాడుతూ వి.ఎం.ఆర్.డి.ఏ ఇటీవల కొత్తగా రూపొందించిన విస్టా యాప్ వినియోగంతో ఆదాయం గణనీయంగా వృద్ధిచెందిందన్నారు. అనకాపల్లి, విజయనగరం లలో ఉన్న జోనల్ ఆఫీసుల ప్రజలకు అందు బాటులో ఉండే విధంగా కార్యకలాపాలను అతిత్వరలో పూర్తి స్థాయిలో చేపడతామన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్ సురేష్ కుమార్, విశాఖపట్నం కలెక్టర్ శ్రీ అభిషిక్త్ కిషోర్, జీవీఎంసీ కమీషనర్ కేతన్ గార్గ్, ఏపీ ఈపీడీసీఎల్ సిఎండి పృధ్వీ తేజ్, అనకాపల్లి జాయింట్ కలెక్టర్ వర్చువల్ గా పాల్గొన్నారు. ఈ సమావేశంలో ప్రధాన ఇంజనీర్ వినయ్ కుమార్, పర్యవేక్షక ఇంజినీర్ మధుసూదనరావు, కార్యదర్శి మురళీకృష్ణ ప్రధాన గణాంకాధికారిహరిప్రసాద్ డీఎఫ్ఓ శిరీష పాల్గొన్నారు.

## పరుశరామరాజు ను కలిసిన డి.పి. రాజు

**- పార్టీ విజయం పై సంభాషణ**



**ఆనందపురం , మే 06 ( మనం న్యూస్ ) :** మూడు రాష్ట్రాల్లో భారతీయ జనతా పార్టీ సాధించిన విజయాలపై హర్షం వ్యక్తం చేస్తూ ఆనందపురం మండలానికి చెందిన విశాఖ జిల్లా కిసాన్ మోర్చ ప్రధాన కార్యదర్శి డి.పి. రాజు, విశాఖ జిల్లా బీజేపీ అధ్యక్షుడు ఎం. ఎం. ఎన్. పరుశరామరాజును మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. అసోం, పుదుచ్చేరి, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో పార్టీ గెలుపు సందర్భంగా ఈ కలయిక ఉత్సాహభరితంగా జరిగింది. ఈ సందర్భంగా డి.పి. రాజు మాట్లాడుతూ, మూడు రాష్ట్రాల్లో బీజేపీకి వచ్చిన విజయాలు దేశవ్యాప్తంగా పార్టీపై ప్రజలు ఉంచిన విశ్వాసానికి ప్రతీకని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నాయకత్వంలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలను ఆకట్టుకుంటున్నాయని తెలిపారు.

గ్రామీణాభివృద్ధి, మౌలిక సదుపాయాల విస్తరణ, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలు ప్రజల్లో విశ్వాసాన్ని పెంచాయని చెప్పారు. అసోం రాష్ట్రంలో బీజేపీ గణనీయమైన మెజారిటీ సాధించగా, పుదుచ్చేరి, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో కూడా పార్టీ ప్రదర్శన గణనీయంగా మెరుగుపడినట్లు ఆయన వివరించారు. విభిన్న ప్రాంతాల్లో ప్రజల మద్దతు పెరగడం పార్టీ భవిష్యత్తుకు శుభసూచకమని అభిప్రాయపడ్డారు. విశాఖ జిల్లా అధ్యక్షుడు పరుశరామరాజు మాట్లాడుతూ, ఈ విజయాలు పార్టీ కార్యకర్తల కృషి, నాయకత్వం పట్ల ఉన్న నమ్మకానికి ఫలితమని తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రజా సమస్యల పరిష్కారం కోసం కట్టుబడి పనిచేస్తామని, పార్టీ సిద్ధాంతాలను గ్రామ స్థాయికి చేర్చేందుకు కృషి కొనసాగుతుందని చెప్పారు. ఈ సందర్భంగా నాయకులు ఒకరికొకరు అభినందనలు తెలియజేసుకుని, రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతానికి కలిసి పనిచేయాలని సంకల్పించారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో ముగిసింది

## సంజీవిని ఆసుపత్రిలో వ్యక్తి దుర్మరణం




**చోడవరం , మే 06 ( మనం న్యూస్ ) :** చోడవరం సంజీవిని ఆసుపత్రిలో భోగాపురంకి చెందిన పాలిమేర అప్పారావు (80) దుర్మరణం పాలయ్యాడు. దీనిపై మృతుని బంధువులు సమాచారం మేరకు రెండు రోజుల క్రితం ప్రమాదవశాత్తు ఇంట్లో జారిపడిన మృతుడు అప్పరావు ను చోడవరం సంజీవని మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రికి తరలించారు. మృతునికి నడుము ఆపరేషన్ చేస్తే బాగుపడుతుందని ఆసుపత్రి వర్గాలు నమ్మబలికాయన్నారు. ఆపరేషన్ బాగా జరిగిందన్న ఆసుపత్రి వర్గాలు .. చనిపోయాడని ఓ మారు, కోమాలోకి వెళ్ళిపోయాడు అని మరొక మారు చెబుతూ సినిమాను తలపిస్తున్నారని భార్య అప్పలనర్స, బంధువులు ఆరోపిస్తున్నారు. తక్షణమే పోలీసులు తగిన చర్యలు తీసుకుని న్యాయం చేయవలసిందిగా మృతిని భార్య కుమారుడు డిమాండ్ చేస్తున్నాడు.

# స్వఛ్ఛ రథాలు ఎక్కడ..?

**- మండలానికి రెండు స్వచ్ఛ రథాలు కేటాయించిన కూటమి ప్రభుత్వం**
**- ప్రభుత్వ లక్ష్యాలు, ఆదేశాల పట్ల అధికారుల నిర్లక్ష్యం**

**చోడవరం , మే 06 ( మనం న్యూస్ ) :** చోడవరం మండలంలో స్థానిక ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్ రాజు, అధికారులు ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన స్వచ్ఛ రథాల జాడ ఎక్కడ అని స్థానికులు, ప్రజా సంఘాల వారు ప్రశ్నిస్తున్నారు. కూటమి ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ భారత్ లక్ష్యంతో మండలానికి రెండు స్వచ్ఛ రథాలను కేటాయించారు. దీనిలో భాగంగానే చోడవరం మండలానికి రెండు స్వచ్ఛ రథాలను స్థానిక ఎమ్మెల్యే, అధికారులు ప్రారంభించారు. ప్రతి గ్రామం, ప్రతి ఇంటిలోనూ పనికిరాని తడి పొడి చెత్తను అందజేసి స్వచ్ఛ రథం ద్వారా వినియోగ దారులకు కావలసిన వస్తువులను అందజేస్తూ... స్వచ్ఛ భారతే లక్ష్యంగా ఉపముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్ గ్రామీణ పంచాయితీరాజ్ శాఖ ఆధ్వర్యంలో మండల పరిషత్ అధికారుల పర్యవేక్షణలో స్వచ్ఛ రథాలను ప్రవేశ పెట్టారు. దీనిలో భాగంగా చోడవరం మండ లానికి





అందజేసిన రెండు స్వచ్ఛ రథాలలో ఒకటి గ్రామాల్లో స్వచ్ఛతే హే సేవ చేస్తుండగా, మరొక స్వచ్ఛ రథాన్ని ప్రైవేటు వ్యాపారానికి వాడుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. మండల పరిధిలో 32 గ్రామాలకు సేవలందించ చేందుకు వినియోగించాల్సిన రెండు స్వచ్ఛ రథాలపై మండల అధికారుల పర్యవేక్షణ లోపం, నియంత్రణ కోల్పోవడంతో ప్రైవేటు ఆపరేటర్ల వినియోగంలో ఉందనే వార్తలు వినిపిస్తున్నాయి. చోడవరం మండల స్వచ్ఛ రథాలు ఒకసారి ఎంపీడీవో కార్యాలయం ఆవరణలోను, మరొకసారి పుచ్చ కాయల వ్యాపారస్తుల వద్ద కనిపిస్తుండడంతో,... పలు అనుమానాలు హల్ చల్ చేస్తున్నాయి. దీనిపై మండల పరిషత్ అధికారులు వాస్తవాలను వెలుగులోకి తీసుకువచ్చి, స్వచ్ఛ రథాలను గ్రామీణ సేవలో వినియోగిం చాల్సిందిగా మహిళలు, ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# టీడీపీ విస్తృత స్థాయి సమావేశం కూనవరంలో ఘనంగా నిర్వహణ

**పోలవరం జిల్లా ( చింతూరు, కూనవరం) , మే 06 ( మనం న్యూస్ ) :** కూనవరం మండల కేంద్రంలో బుధవారం రోజు తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశం ఆత్మీయ వాతావరణంలో ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి మండల టీడీపీ అధ్యక్షులు యడవల్లి భాస్కర్ రావు నాయకత్వం వహించగా, ముఖ్య అతిథిలుగా రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్, ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి, నియోజకవర్గ పరిశీలకులు కొల్లుబోయిన శ్రీనివాస్ యాదవ్ కూడా పాల్గొన్నారు. కార్యకర్తలను, నాయకులను ఉద్దేశించి సభా ప్రాంగణంలో ఎమ్మెల్యే శిరీష దేవి దిశా నిర్దేశం చేశారు ఏ విధంగా పార్టీని ముందు తీసుకెళ్లాలి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రజల్లోకి ఎలా తీసుకువెళ్లాలి కార్యకర్తలు నాయకులు సమన్వయం ఏ విధంగా చేసుకోవాలని అనే విషయాలపై సమావేశం నిర్వహించారు.

**టీడీపీలోకి భారీగా వలసలు – 60 కుటుంబాలు చేరిక**

టీడీపీ అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, నాయకత్వంపై నమ్మకంతో మండలంలోని పలు గ్రామాల నుంచి సుమారు 60 కుటుంబాలు ఇతర పార్టీలను వీడి తెలుగుదేశం పార్టీలో చేరాయి. వారికి ఎమ్మెల్యే శిరీషాదేవి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.





**కార్యకర్తలే పార్టీ బలం – అబ్జర్వర్ శ్రీనివాస్ యాదవ్**

సమావేశంలో అబ్జర్వర్ శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ "పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు నేను, ఎమ్మెల్యే శిరీష దేవి ఎప్పుడూ అందుబాటులో ఉంటాము . కార్యకర్తల సంక్షేమమే మ ప్రధాన లక్ష్యం" అని నిర్వాసితుల సమస్యలు, ఆర్అండ్ఆర్ ప్యాకేజీ అమలు విషయం లో లోపాలు ఉంటే వాటిని వెంటనే ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చి సమస్యలు పరిష్కరించుకోవాలని సూచన చేస్తూ అలాగే చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కొత్త జిల్లాల ఏర్పాటు, అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. టీడిపి మండల నాయకులు ఎమ్మెల్యే దృష్టికి సమస్యల గురించి ప్రస్తావించగా వాటికి సానుకూలంగా స్పందిస్తూ గ్రామాల అభివృద్ధికి హామీలు, రోడ్ల సమస్యలు త్వరలో పరిష్కారం దొరుకుతుందని అలాగే గండి కొత్తగూడెం, మెట్టరామవరం ప్రాంతాల్లో అభివృద్ధి పనులు 2029 లోపు పూర్తి అవుతాయని ఆశాభావం వ్యక్తం చేస్తూ అన్ని గ్రామాలకు న్యాయం చేస్తామని తెలుగుదేశం ప్రభుత్వం విలీన మండలాల అభివృద్ధికి కోట్ల రూపాయల నిధులు కేటాయిస్తున్నట్టు తెలియజేశారు


**పార్టీ నాయకుల భారీ గా పాల్గొనడం**

ఈ కార్యక్రమంలో మండల స్థాయి, గ్రామ స్థాయి, అనుబంధ సంఘాల నాయకులు, మహిళా నాయకులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సభ ప్రాంగణం మొత్తం కార్యకర్తల ఉత్సాహంతో కళకళలాడింది.కార్యక్రమం అనంతరం ప్రభుత్వ పాఠశాలలో చదివి అత్యద్భుతమైన ప్రతిభను కనబరిచి అధిక మార్కులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు ప్రోత్సహించే కార్యక్రమం జరిపించారు

**పదవ తరగతి టాపర్లకు ఘన సన్మానం**

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివి పదవ తరగతిలో మండల టాపర్లుగా నిలిచిన విద్యార్థులను ఎమ్మెల్యే శిరీషాదేవి సత్కరించారు. "మీ కష్టం భవిష్యత్తుకు బంగారు బాట వేస్తుంది" అని ఆమె విద్యార్థులను అభినందించారు. గ్రామీణ విద్యార్థుల ప్రతిభను మరింత ప్రోత్సహిస్తామని హామీ ఇచ్చారు. కూనవరం మండల టీడీపీ సమావేశం గ్రామీణ రాజకీయ ఉత్సాహాన్ని ప్రతిబింబించింది. కొత్త చేరికలు, విద్యార్థుల సన్మానం, అభివృద్ధి హామీలతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

---



## వేసవి కాలంలో చర్మ రక్షణ మరియు జాగ్రత్తలు అవసరం


**గీతం ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ ఫర్జానా**

**భీమునిపట్నం , మే 06 ( మనం న్యూస్ ) :** వేసవి కాలంలో చర్మ రక్షణ మరియు జాగ్రత్తల పై అవగాహన కల్పిస్తూ గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్(జిమ్సర్) ఆసుపత్రి డెర్మటాలజీ విభాగం నగర ప్రజలకు పలు సూచనలు చేసింది. పెరుగుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా చర్మంపై పడే ప్రతికూల ప్రభావాలను అరికట్టడానికి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గీతం మెడికల్ కాలేజ్ (జిమ్సర్) ప్రొఫెసర్ డాక్టర్ ఫర్జానా సూచించారు. ఈ సందర్భంగా ఆమె ప్రత్యేక వేసవి చిట్కాలను వివరించారు. వేసవిలో ముఖంపై పేరుకుపోయిన చెమట జిడ్డును తొలగించుకోవడానికి రోజుకు రెండు మూడు సార్లు మైల్డ్ క్లెన్సర్‌తో శుభ్రం చేసుకోవాలని అయితే అతిగా కడగడం వల్ల చర్మం సహజత్వాన్ని కోల్పోతుందని ఆమె హెచ్చరించారు. వేసవిలో శరీరానికి భారీ క్రీములకు వాడటానికి బదులుగా జిడ్డు లేని ఆధారిత మాయిశ్చరైజర్లను వాడటం ఉత్తమమని అలాగే ఎండ నుండి రక్షణ పొందడానికి గొడుగులు , టోపీలు, సన్‌గ్లాసెస్ మరియు వదులైన కాటన్ దుస్తులను ధరించాలన్నారు. సన్‌స్క్రీన్ వాడకం విషయంలో అశ్రద్ధ వద్దు అని చెబుతూ ఇంట్లో ఉన్నప్పటికీ ఎస్‌పిఎఫ్ 30 కలిగిన బ్రాండ్ స్పెక్ట్రమ్ సన్‌స్క్రీన్‌ను రాసుకోవాలని, ప్రతి 3-4 గంటలకు ఒకసారి దానిని మళ్ళీ అప్లై చేయాలని డాక్టర్ ఫర్జానా స్పష్టం చేశారు. శరీరంపై గల చర్మ రంధ్రాలు మూసుకుపోయి మొటిమలు రాకుండా ఉండాలంటే తక్కువ మేకప్ వేసుకోవాలని, నాన్ కామెడోజెనిక్ ఉత్పత్తులనే వాడాలని సూచించారు. వేసవిలో వచ్చే ఫంగల్ ఇన్ఫెక్షన్లు మరియు సెగ్గడ్డల పట్ల జాగ్రత్తగా ఉండాలని, క్రమం తప్పకుండా స్నానం చేస్తూ చెమట పట్టిన బట్టలను వెంటనే మార్చుకోవాలని ఆమె హితవు పలికారు. చర్మ సమస్యలు తీవ్రంగా ఉంటే వెంటనే డెర్మటాలజిస్ట్‌ను సంప్రదించాలని తెలిపారు.

## పుచ్చ వాని చెరువుకు పూర్వవైభవం

**తవ్వవ్వనిపాలెం రైతన్నల సాగు కష్టాలకు శాశ్వత పరిష్కారం**

**అనకాపల్లి , మే 06 ( మనం న్యూస్ ) :** సబ్బవరం మండలంలోని తవ్వ వానిపాలెం గ్రామ రైతాంగానికి దశాబ్దాల కల గా మిగిలిన సాగునీటి కల సాకార కాబోతోంది చారిత్రాత్మకమైన పు చ్చువాన్ని చెరువు పునరుద్ధరణ పనులు చేపట్టడం ద్వారా ఆ ప్రాంత వ్యవసాయ ముఖచిత్రం పూర్తిగా మారనుంది. ఒకప్పుడు జలకళతో అలలాడి ఈ చెరువు, కాలక్రమేణా పూడిక తో నిండిపోయి తన ఉనికిని కోల్పోయింది. సుమారు 137 ఎకరాల భారీ విస్తీర్ణంలో ఉన్న ఈ చెరువు గర్భం అంతా మట్టితో నిండిపోవడంతో, వర్షాలు కురిసినా నీటిని నిల్వ చేసే సామర్థ్యం లేక అటు సాగునీరు అందక, ఇటు భూగర్భ జలాలు పెరగక రైతులు తీవ్ర ఇబ్బందులు పడేవారు. ముఖ్యంగా 217 ఎకరాల ఆయకట్టు ఉన్న ఈ చెరువు కింద పంటలు పండించడం రైతులకు గగనంగా మారింది. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకం గా చేపట్టిన 'జలధారా – జలహారతి' కార్యక్రమం లో భాగంగా పుచ్చ వాని చెరువుకు కొత్త జీవం పోస్తోంది. చెరువు గర్భంలో దశాబ్దాలుగా పేరుకుపోయిన పూడికను తొలగించడంతో పాటు, నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచేలా పటిష్టమైన చర్యలు చేపడుతున్నారు. కేవలం పూడిక తీతకే పరిమితం కాకుండా, చెరువు గట్లను పటిష్టం చేయడం తద్వారా నీటి వృథాను అరికట్టాలని అధికారులు ప్రణాళికలు రూపొందించారు. ఆయకట్టుకు నీరు చేరే ప్రధాన కాలువలను




కూడా ఆధునీకరిస్తుండటంతోపాటు చివరి 217 ఎకరాల వరకు సాగునీరు అందుతుందనే ధీమా రైతుల్లో వ్యక్తమవుతోంది. ఈ పునరుద్ధరణ పనుల వల్ల కేవలం ఎకరాలకు సాగునీరు మాత్రమే కాకుండా, చుట్టుపక్కల బావులు మరియు బోర్లలో నీటి మట్టం గణనీయంగా పెరిగి తాగునీటి సమస్య కూడా పరిష్కారం కానుంది. ?ఈ మార్పు తవ్వవాని పాలానికి మరియు దిగువ గ్రామాలు ఆర్థిక స్థిరత్వానికి బాటలు వేయనుంది. 217 ఎకరాల పంట భూమిలకు మరియు ఇప్పుడు రెండు పంటలకు సరిపడా నీరు అందే అవకాశం ఉండటంతో, దిగుబడి పెరిగి రైతు కుటుంబాల్లో కొత్త వెలుగులు నిండ నున్నాయి. పూడిక మట్టిని రైతులు తమ పొలాలకు తరలించుకోవడం ద్వారా భూమి సారవంతం కావడం మరో విశేషం. వెరసి, పుచ్చ వానిపాలెం చెరువు కేవలం ఒక నీటి వనరుగా మాత్రమే కాకుండా, వందలాది రైతు కుటుంబాల జీవనాధారంగా అవతరిస్తోంది. సబ్బవరం మండలంలోని ఇతర గ్రామాలకు కూడా స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నది. ఈ పునరుద్ధరణ పనుల పట్ల గ్రామస్తులు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఆర్ఎస్ డిపి కుటుంబీకులకు పరామర్శ



**ఆనందపురం , మే 06 ( మనం న్యూస్ ) :** కీర్తిశేషులైన మాజీ మంత్రి అర్ఎస్‌డీపీఎన్ రాజు కుటుంబానికి పార్టీ నేతలు సానుభూతి తెలిపారు. పాండ్రంగి గ్రామంలోని కీర్తిశేషులైన మాజీ మంత్రివర్యులు అర్ఎస్‌డీపీఎన్ రాజు స్వగృహాన్ని విశాఖ పార్లమెంటు అధ్యక్షులు చోడే వెంకట పట్టాభిరామ్ సందర్శించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఇటీవల జరిగిన ఆయన మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, నాలుగు సార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించిన అర్ఎస్‌డీపీఎన్ రాజు ఎన్టీఆర్ కేబినెట్‌లో మంత్రిగా సేవలందించి పార్టీ అభివృద్ధికి విశేష కృషి చేశారు. నిజాయితీ, నిబద్ధత కలిగిన నాయకుడిగా ఆయన చిరస్మరణీయుడిగా నిలిచిపోతారని నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంటు ఉపాధ్యక్షురాలు బమ్మిడి ఉమ తెలుగు రైతు అధ్యక్షుడు డి.ఎ.ఎన్ రాజు, జిల్లా పార్టీ కార్యదర్శి బోర అప్పలసూరి, పద్మనాభం మండల పార్టీ కార్యదర్శి మహంతి అప్పలరమణ (శ్రీనివాసరావు), అల్లూరి చిత్ర నిర్మాత సత్యనారాయణ రాజు, కాటమయ్య చెరువు మాజీ అధ్యక్షుడు వెన్ని అప్పలరాజు, పల్లంటి పాపారావు, వెన్ని అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేయాలి

## - 08న ఇండియన్ రెడ్ క్రాస్ డే సందర్భంగా కార్యక్రమాలపై డీఆర్వో సూచనలు



**విశాఖపట్నం , మే 06 ( మనం న్యూస్ ) :** ప్రతి ఉద్యోగీ, పౌరులూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎం. విశ్వేశ్వర నాయుడు పిలుపునిచ్చారు. ఈ నెల 08న జరగనున్న ఇండియన్ రెడ్ క్రాస్ డే సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై బుధవారం ఆయన వివిధ విభాగాల అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. రక్తదానం ప్రాణాలను రక్షించే మహత్తర సేవ అని, దానిలో అందరూ భాగ స్వామ్యం కావాలన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాల యాలు, శాఖలు సమన్వయంతో వ్యవహరించాలని చెప్పారు. శుక్రవారం ఉదయం 08.00 గంటలకు జాయింట్ కలెక్టర్ చేతుల మీదుగా ఇండియన్ రెడ్ క్రాస్ భవనంలో రక్తదాన శిబిరం ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. ప్రతి ఉద్యోగి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ప్రజల్లో రక్తదానం పట్ల అవగాహన కల్పించేందుకు విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

## ఒకనెల - ఒకగ్రామం - నాలుగు సందర్శనలు" కార్యక్రమం

**దేవరాపల్లి , మే 06 ( మనం న్యూస్ ) :** రెవెన్యూ శాఖకు సంబం ధించిన ప్రజా ఫిర్యాదులను వేగంగా పరిష్కరించుటకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఒకనెల – ఒకగ్రా మం – నాలుగు సందర్శ నలు" కార్యక్రమం మండల స్థాయిలో అమలు చేయబడుచున్నదని నేడు (గురువారం ) కొత్తపెంట లో ప్రారంభం కానున్నట్లు తహసీల్దార్ పి. లక్ష్మీదేవి బుధవారం ఒక ప్రకటన విలేకరులకు తెలిపారు . ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ఈ నెల 7వ తేదీ నేటి నుండి వరుసగా నాలుగు వారాల పాటు ప్రతి గురువారం రెవెన్యూ అధికారుల బృందం గ్రామస్థాయిలో సందర్శించి ప్రజల నుండి ఫిర్యాదు స్వీకరించనున్నట్లు తెలిపారు. ఈ నాలుగు సందర్శనలు ఈ విధంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ నెల 7వ తేదీన ఫిర్యాదుల స్వీకరణ, పీజీ ఆర్ ఎస్ నమోదు, 14వ తేదీన ఫీల్డ్వెరిఫికేషన్ పురోగతి సమాచారం ఉంటుందన్నారు.

# బెన్నవరం సాగరం చెరువుకు పూర్వ వైభవం

## ఎస్ రాయవరం రైతన్నల సాగు కష్టాలకు శాశ్వత పరిష్కారం




**అనకాపల్లి , మే 06 ( మనం న్యూస్ ) :** ఎస్ రాయవరం మండలంలోని ఎస్ రాయవరం గ్రామ రైతాంగానికి దశాబ్దాల కలగా మిగిలిన సాగునీటికల సాకార కాబోతోంది. చారిత్రాత్మకమైన బెన్నవరం సాగరం చెరువు పునరుద్ధరణ పనులు చేపట్టడం ద్వారా ఆ యా ప్రాంత వ్యవసాయ ముఖచిత్రం పూర్తిగా మారనుంది. ఒకప్పుడు జలకళతో అలలాడి ఈ చెరువు, కాలక్రమేణా పూడికతో నిండిపోయి తన ఉనికిని కోల్పోయింది. సుమారు 64 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ చెరువు గర్భం అంతా మట్టితో నిండిపోవడంతో, వర్షాలు కురిసినా నీటిని నిల్వ చేసే సామర్థ్యం లేక అటు సాగునీరు అందక ఇటు భూగర్భ జలాలు పెరగక రైతులు తీవ్ర ఇబ్బందులు పడేవారు. ముఖ్యంగా 574 ఎకరాల ఆయకట్టు ఉన్న ఈ చెరువు కింద పంటలు పండించడం రైతులకు గగనంగా మారింది .ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'జలధారా – జలహారతి' కార్యక్రమం లో భాగంగా బెన్నవరం సాగరం చెరువుకు కొత్త జీవం పోస్తోంది. చెరువు గర్భంలో దశాబ్దాలుగా పేరుకుపోయిన పూడికను తొలగించడంతో పాటు, నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచేలా పటిష్టమైన చర్యలు చేపడుతున్నారు. కేవలం పూడిక తీతకే పరిమితం కాకుండా, చెరువు గట్లను పటిష్ఠం చేయడం తద్వారా నీటి వృథాను అరికట్టాలని అధికారులు ప్రణాళికలు రూపొందించారు. ఈ ఆయకట్టుకు నీరు చేరే ప్రధాన కాలువలను కూడా ఆధు నీకరిస్తుండటంతో పాటు చివరి 574 ఎకరాల వరకు సాగునీరు అందుతుందనే ధీమా రైతుల్లో వ్యక్తమవుతోంది. ఈ పునరుద్ధరణ పనుల వల్ల కేవలం 574 ఎకరాలకు సాగునీరు మాత్రమే కాకుండా, చుట్టుపక్కల బావులు మరియు బోర్లలో నీటి మట్టం గణనీయంగా పెరిగి తాగునీటి సమస్య కూడా పరిష్కారం కానుంది. ఈ మార్పు ఎస్ రాయవరం దిగువ గ్రామాలు ఆర్థిక స్థిరత్వానికి బాటలు వేయనుంది. 574 ఎకరాల పంట భూములకు మరియు ఇప్పుడు రెండు పంటలకు సరిపడా నీరు అందే అవకాశం ఉండటంతో, దిగుబడి పెరిగి రైతు కుటుంబాల్లో కొత్త వెలుగులు నిండనున్నాయి. పూడిక మట్టిని రైతులు తమ పొలాలకు తరలించుకోవడం ద్వారా భూమి సారవంతం కావడం మరో విశేషం. వెరసి, బెన్నవరం సాగరం చెరువు కేవలం ఒక నీటి వనరుగా మాత్రమే కాకుండా, ఎస్ రాయవరం వందలాది రైతు కుటుంబాల జీవనాధారంగా అవతరిస్తోంది. ఎస్ రాయవరం మండలంలోని ఇతర గ్రామాలకు కూడా స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నది. ఈ పునరుద్ధరణ పనుల పట్ల గ్రామస్తులు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఈనెల 15 లోపు పాఠశాల బస్సుల తనిఖీ పూర్తి : జిల్లా రవాణా అధికారి మనోహర్




**అనకాపల్లి , మే 06 ( మనం న్యూస్ ) :** పాఠశాల విద్యార్థుల రవాణా భద్రతను దృష్టిలో ఉంచుకొని రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా నిర్వహిస్తున్న ప్రత్యేక తనిఖీలలో భాగంగా అనకాపల్లి జిల్లాలో విద్యా సంస్థలకు చెందిన బస్సులపై సమగ్ర తనిఖీలు గత వరం రోజులుగా చేపడుతున్నామని జిల్లా రవాణా అధికారి జి. మనోహర్ తెలిపారు. మోటార్ వెహికల్ చట్టం మరియు బస్ బాడీ కోడ్ ప్రకారం పాఠశాల బస్సులు భద్రతా ప్రమాణాలను పాటిస్తున్నాయా లేదా అనే అంశాలను మోటారు వాహన తనిఖీదారుల బృందాలు పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ఈ డ్రైవ్ కోసం మొత్తం 5 మోటారు వాహన తనిఖీదారుల బృందాలు ఏర్పాటు చేసి జిల్లాలో ఉన్న 500కు పైగా విద్యాసంస్థల బస్సులపై తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. ఇప్పటివరకు 80 విధ్యా సంస్థలను సందర్శించి 298 పాఠశాలా మరియు కాలేజీ బస్సులను తనిఖీ చేసి, భద్రతా లోపాలు ఉన్న 218 బస్సులకు లోపాలను సరిచేసుకోవాలని నోటీసులు జారీ చేసినట్లు పేర్కొన్నారు. మిగిలిన బస్సులను కూడా ఈ నెల 15వ తేదీ లోపు తనిఖీ పూర్తి చేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా, అన్ని పాఠశాల సిబ్బందికి భద్రతా ప్రమాణాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. పాఠశాల బస్సులలో అగ్ని ప్రమాద భద్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు స్పష్టం చేశారు. పరిశీలనలో ముఖ్యంగా ఫైర్ డిటెక్షన్ ఉ సప్రెషన్ సిస్టమ్, ఫైర్ అలారం సిస్టమ్, ఫైర్ ఎక్స్టింగ్విషర్లు, అత్యవసర నిర్గమ ద్వారాలు స్పీడ్ గవర్నర్లు, హ్యాండ్ బ్రేక్, సిగ్నల్స్, వైపర్స్ వంటి భద్రతా పరికరాలు సక్రమంగా పనిచేస్తున్నాయా అనే అంశాలను తనిఖీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా రవాణా అధికారి మాట్లాడుతూ, అన్ని పాఠశాలలు, కాలేజీలు మరియు విద్యా సంస్థల యాజమాన్యాలు తమ బస్సులను ఏఐఎస్–63 ప్రమాణాలు ఏపీ ఎంవీ రూల్స్ 185(జి) ప్రకారం పూర్తిగా సరిచేసి, అవసరమైన మరమ్మతులు చేపట్టి, ఈ నెలాఖరు లోపు ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు పొందాలని ఆదేశించారు. జూన్ నెలలో పాఠశాలలు ప్రారంభమయ్యే దృష్ట్యా ఈ ప్రక్రియను అత్యవసరంగా పూర్తి చేయాలని సూచించారు. భద్రతా లోపాలు ఉన్న బస్సులకు నోటీసులు జారీ చేసి, 2 వారాల గడువు ఇవ్వబడుతున్నదని, ఆ గడువు తర్వాత కూడా లోపాలు సరిచేయకపోతే మోటార్ వెహికల్ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పాఠశాల బస్సుల భద్రతలో పాఠశాల యాజమాన్యం కూడా సమాన బాధ్యత వహించాలని, డ్రైవర్ల ఆరోగ్య పరిస్థితి, వాహనాల నిర్వహణ, భద్రతా పరికరాల పనితీరును నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. అదే విధంగా తల్లి తండ్రులు కూడా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్స్ లో పాఠశాల బస్సుల భద్రతా అంశాలపైనా పాఠశాల యాజమాన్యం తో చర్చించాలని సూచించారు. రవాణా శాఖ తరచూ పాఠశాల బస్సులపై తనిఖీలు నిర్వహిస్తూ, అన్ని వాహనాలు నిర్దేశిత భద్రతా ప్రమాణాలను పాటిస్తున్నాయా అనే అంశంపై కఠినంగా పర్యవేక్షణ కొనసాగిస్తుందని తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా ఇలాంటి ప్రత్యేక తనిఖీలు నిరంతరాయంగా కొనసాగుతాయని జిల్లా రవాణా అధికారి తెలిపారు.

# సిగినాపల్లిలో మేకలు గొర్రెలకు వ్యాక్సినేషన్ కార్యక్రమం

## రైతులు ముందస్తుగా వ్యాధులను గుర్తించి జాగ్రత్తలు తీసుకోవాలి : రామకృష్ణ



**గూడెంకొత్తవీధి , మే 06 ( మనం న్యూస్ ) :** మండలంలో దామనపల్లి పంచాయతీ పరిధిలోని సిగినాపల్లి గ్రామంలో మేకలు, గొర్రెలకు సీజనల్ వ్యాధుల నివారణ కోసం వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహించారు. తాజా మాజీ సర్పంచ్ కె. రామకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామంలోని పశువులకు వ్యాక్సిన్లు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల గ్రామంలో మేకలు, గొర్రెలకు విరోచనాలు, నోటి వాపు వంటి సీజనల్ వ్యాధులు సోకుతూ చనిపోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయని గ్రామస్తులు తెలియజేయడంతో వెంటనే పంచాయతీ వెటర్నరీ అసిస్టెంట్‌ను పిలిపించి వ్యాక్సినేషన్ చేపట్టినట్లు తెలిపారు. పశుపోషక రైతులు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి పశువుల శాలలను ఎప్పటి కప్పుడు శుభ్రంగా, తడి లేకుండా ఉంచాలని సూచించారు. అలాగే వ్యాధిగ్రస్తమైన మేకలు, గొర్రెలను ఇతర పశువుల నుంచి వేరుగా ఉంచాలని అవగాహన కల్పించారు. వెటర్నరీ అసిస్టెంట్ సతీష్ మాట్లాడుతూ పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో తిరుగుతూ ప్రజలకు పశువుల వ్యాధులపై అవగాహన కల్పిస్తూ అందుబాటులో ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్ తెల్లన్నా దొరా పాల్గొన్నారు.

# అపర భగీరథుడు ప్రజా సంక్షేమ నేత నరేంద్ర మోడీ

## ఓబిసి అనకాపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు యార్ర వెంకటరావు



**అనకాపల్లి / చీడికాడ , మే 06 ( మనం న్యూస్ ) :** అపర భగీరథుడు ప్రజాసంక్షేమ నేత నరేంద్ర మోడీ అని ఓబీసీ అనకాపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు, వి బి జి రాంజీ కో కన్వీనర్ యార్ర వెంకటరావు అన్నారు. అనకాపల్లి జిల్లా చీడికాడ మండల కేంద్రంలోని ఆయన నివాస గృహంలో బుధవారం విలేకరులతో మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలే బిజెపికి పట్టం కడుతున్నాయన్నారు. ఇటీవల జరిగిన పాండిచ్చేరి పశ్చిమ బెంగాల్ అస్సాం రాష్ట్రంలో బిజెపి ఘన విజయం సాధించిందంటే దానికి అమిత్ షా నరేంద్ర మోడీ నాయకత్వమేనని అడుగుజాడల్లో అధ్యక్షులు నితిన్ నవీన్ సారధ్యంలో విజయబావుటా ఎగరవేసిందన్నారు. ఈ సందర్భంగా విజయోత్సవాలిని చీడికాడలో నిర్వహించారు. పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి సంక్షేమానికి మోడీ చేస్తున్న కృషి ఎనలేనిదన్నారు. అటువంటి నాయకత్వంలో పనిచేయడం ఆనందంగా ఉందన్నారు. విశాఖపట్నం రైల్వే జోన్ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడం ఈ ప్రాంతానికి శుభ తరుణం అన్నారు. పేద బడుగు బలహీన వర్గాలకు గూడు సౌకర్యం కల్పించాలని మోడీ జిల్లా నిర్మాణానికి సైతం నిధులు పెంచిన విషయం తెలిసిందే అన్నారు. ఇదే కాకుండా వారికి కడుపునిండా భోజనం పెట్టేందుకు ఉచిత బియ్యం పథకం ప్రవేశ పెట్టడం దానికి నిధులు భారీ స్థాయిలో కేటాయించడం అభినందనీయమన్నారు. అటువంటి నేత సుదీర్ఘకాలం ప్రధానిగా ఉంటే దేశం ఏ విధంగా అభివృద్ధి చెందుతుందో అర్థమవుతుందన్నారు. నేడు ఆయన అడుగుజాడల్లో బిజెపి పార్టీలో పని చేసేందుకు అనేకమంది బిజెపి తీర్థం పుచ్చుకుంటున్నారని ఆయన తెలిపారు. రానున్న రోజుల్లో క్షేత్రస్థాయిలో బిజెపిని అభివృద్ధి పరచడమే కాకుండా క్షేత్రస్థాయిలో నాయకత్వాలను సిద్ధం చేసేందుకు తామంతా కృషి చేస్తున్నామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

# లంబసింగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

# ఆకస్మిక తనిఖీ చేసిన ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి ఆదిత్య వర్మ

**ఏఎస్ఆర్ జిల్లా (పాడేరు) , మే 06 ( మనం న్యూస్ ) :** చింతపల్లి మండలం లంబసింగి పర్యటనలో భాగంగా ఐటిఏ ప్రాజెక్ట్ అధికారి ఆదిత్య వర్మ బుధవారం పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు తోపాటు లంబసింగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (గ్రానజ) ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆసుపత్రికి వస్తున్న రోగుల సంఖ్య, వారికి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. రిజిస్ట్రేషన్ కౌంటర్ వద్ద రోగులు వేచి ఉండకుండా త్వరితగతిన సేవలు అందించాలని ఆదేశించారు. మందుల నిల్వ పరిశీలన, ఆసుపత్రిలోని ఫార్మసీని తనిఖీ చేసి, అవసరమైన అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయా లేదా అని పరిశీలించారు. స్టాక్ రిజిస్టర్‌ను తనిఖీ చేస్తూ, మందుల కొరత లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. సిబ్బంది పనితీరు, వైద్యులు సిబ్బంది సమయపాలన పాటించాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని





హెచ్చరించారు. బయోమెట్రిక్ హాజరును పరిశీలించారు. పేషెంట్లతో ముఖాముఖి, వార్డుల్లో చికిత్స పొందుతున్న రోగులతో నేరుగా మాట్లాడారు. వారికి అందుతున్న వైద్యం, ఇతర సదుపాయాలు సిబ్బంది ప్రవర్తన గురించి అడిగి తెలుసుకున్నారు. రికార్డుల నిర్వహణలో ఆసుపత్రికి సంబంధించిన వివిధ రికార్డులు, రిజిస్టర్లను నిశితంగా పరిశీలించి, డేటా నిర్వహణలో పారదర్శకత ఉండాలని ఆదేశించారు.

**మెరుగైన సేవలే లక్ష్యం**

అనంతరం ఆయన మాట్లాడుతూ, గిరిజన ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. పీహెచ్‌సీ పరిధిలో పారిశుధ్యం మెరుగుపరచాలని, అత్యవసర సేవల కోసం 24 గంటలు అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దినేష్ కుమార్, డాక్టర్ వరప్రసాద్, స్టాఫ్ నర్సులు, ఏఎన్ఎమ్స్ తో పాటు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చింతపల్లి లో ఎస్టి కమిషన్ సభ్యుడు కిల్లు సాయిరాం పర్యటన

**చింతపల్లి , మే 06 ( మనం న్యూస్ ) :** ఎస్టి కమిషన్ సభ్యుడు కిల్లు సాయిరాం బుధవారం చింతపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌తో పాటు మండల తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి అక్కడి పరిస్థితులను స్వయంగా పరిశీలించారు. ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, ప్రభుత్వ పథకాల అమలు తీరుపై సంబంధిత అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. మౌలిక సదుపాయాలు, సేవల అందుబాటు అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో భాగంగా చింతపల్లి ఎస్ఐ ఎం. వెంకటరమణ కీలక పాత్ర పోషించారు. ఎస్టి కమిషన్ సభ్యుడు కిల్లు సాయిరాంను కలిసి ఆయన మండలంలోని పరిస్థితులను సమగ్రంగా వివరించారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో సేవల నిర్వహణ, తహశీల్దార్ కార్యాలయంలో పనితీరు, అలాగే



ప్రాంతంలో చట్టశాంతి పరిస్థితులపై వివరాలను అందించారు. అవసరమైన అంశాలపై తక్షణ చర్యలు తీసుకునేలా సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేశారు. ఎస్ఐ వెంకటరమణ చురుకైన సమన్వయంతో పర్యటన సజావుగా కొనసాగినట్లు అధికారులు తెలిపారు

# కిషోరీ బాలబాలికలకు అవగాహన సదస్సు

**విజయనగరం , మే 06 ( మనం న్యూస్ ) :** జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ సాధికారిత అధికారిణి కె.వి. బాలమని ఆధ్వర్యంలో బుధవారం కనపాక ఎంపీపీ స్కూల్లో కిషోరీ వికాసం సమ్మర్ కాంపెయిన్లో భాగంగా కిషోరీ బాలబాలికలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మిషన్ శక్తి, మిషన్ వత్సల్య, వన్ స్టాప్ సెంటర్ సేవలు, టీనేజ్ ప్రెగ్నెన్సీ ప్రమాదాలు, బాల్య వివాహాల నివారణ వంటి అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. మహిళలు, బాలికలు ఎదుర్కొనే సమస్యల పరిష్కా రానికి ప్రభుత్వం అందిస్తున్న సేవలను వినియోగించుకోవాలని సూచించారు. అత్యవసర పరిస్థితు ల్లో ఉపయోగపడే హెల్ప్‌లైన్ నంబర్ల గురించి పిల్లలకి వివరించారు. బాల్య వివాహాలు, తక్కువ వయసులో గర్భధారణ వల్ల కలిగే ఆరోగ్య సమస్య లు, సామాజిక ప్రభావాలపై అవగాహన కల్పిం చారు. ప్రతి ఒక్కరూ చట్టాలను గౌరవించి, బాల్య వివాహాలను అరికట్టడంలో భాగస్వాములు కావా లని కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ పైడి తల్లి, వన్ స్టాప్ సెంటర్ అడ్మినిస్ట్రేటర్ సాయి విజయలక్ష్మి, కౌన్సిలర్ రమాదేవి, అంగ న్వాడీ టీచర్లు,ఆశ వర్కర్లు,కార్యకర్తలు,సిబ్బంది పాల్గొన్నారు.

# 165 ఎకరాల ఆయకట్టులో వరి, అపరాల సాగుకు ఊతం

## 300 రైతు కుటుంబాలకు ప్రయోజనం

**విశాఖపట్టణం , మే 06 ( మనం న్యూస్ ) :** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జలధార-జలహారతి 100 రోజుల కార్యక్రమంలో భాగంగా పెందుర్తి మండలం రాంపురం జెమ్మివాని చెరువుకు పూర్వ వైభవం రానుంది. పెందుర్తి, రాంపురం గ్రామాల్లోని 165 పైచిలుకు ఎకరాల ఆయకట్టుకు ప్రధాన ఆధారమైన ఈ చెరువు పునరుద్ధరణకు అధికార యంత్రాంగం చర్యలు చేపట్టింది. సుమారు రూ.19.73 లక్షల అంచనా వ్యయంతో అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఇక్కడ నీటి మట్టం 6 మీటర్ల కంటే తక్కువ ఉండటంతో దాన్ని 3 మీటర్లకు తీసుకొచ్చేందుకు చర్యలు మొదలు పెట్టింది. జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ ఆదేశాల మేరకు నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా ఉపాధి కూలీల సాయంతో సంబంధిత విభాగాల అధికారులు పనులు మొదలు పెట్టి కొనసాగిస్తున్నారు. పునరుద్ధరణ పనుల్లో రోజుకు సుమారు 160 నుంచి 200 వరకు ఉపాధి కూలీలు భాగస్వామ్యం అవుతున్నారు. డ్వామా, ఇరిగేషన్ అధికారులు పనులను పర్యవేక్షిస్తున్నారు.

**165 ఎకరాల ఆయకట్టు.. 300 రైతు కుటుంబాలకు ప్రయోజనం**

చురుగ్గా పునరుద్ధరణ పనులు జరుగుతున్న రాంపురం చెరువు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే పెందుర్తి, రాంపురం గ్రామాల్లోని సుమారు 165 ఎకరాలకు ఆయకట్టు లభిస్తుంది. 305 రైతు కుటుంబాలకు మేలు జరుగుతుంది. 3500 మంది ప్రజలు ప్రత్యక్ష, పరోక్షంగా ప్రయోజనం పొందుతారు. ప్రధాన పంట వరి కాగా, అపరాల సాగుకు కూడా ఈ జెమ్మివాని చెరువు ఊతం కానుంది. దీనిపై స్థానిక ప్రజా ప్రతినిధులు, రైతులు సంతోషం వ్యక్తం చేశారు. అప్పట్లో ఈ చెరువు కింద ఆయకట్టు భూములకు నిత్యం నీరు లభించేదని, ఇప్పుడు ఈ పునరుద్ధరణ పనులతో





మరళా పూర్వ రోజుల తిరిగొస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వం జలధార-జలహారతి పేరుతో ప్రత్యేక కార్యక్రమం చేపట్టడం వల్ల చెరువు పనులు కూడా వేగంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. రాంపురంతో పాటు... చుట్టు పక్కల గ్రామాల్లో నీటి మట్టం పెరుగుతుంది రాంపురంతో పాటు, చుట్టు పక్కల గ్రామాలైన పినగాడి, పెదగాడి, కరకవానిపాలెం, పెందుర్తి గ్రామాల్లో గ్రౌండ్ వాటర్ లెవెల్ పెరుగుతుంది. ఈ చెరువులో పూడిక తీత పనుల వల్ల ఆయకట్టుకు ఉపయోగ పడటంతో పాటు, తాగునీరు లభిస్తుంది. బోర్లలో నీటి సామర్థ్యం పెరుగుతుంది. ఈ చెరువు పూడిక తీత పనుల వల్ల రైతులందరికీ ఉపాధి లభిస్తుంది. వ్యవసాయ, తాగునీటి అవసరాలు తీరుతాయి. జలధారతో ఈ పనులు చేపట్టడం చాలా సంతోషంగా ఉంది. ప్రభుత్వానికి, అధికార యంత్రాంగానికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

**మా పంట పొలాలకు పుష్కలంగా నీరు అందుతుంది : సిరికి భవానీ, రైతు, రాంపురం.**

జెమ్మివాని చెరువు అభివృద్ధి వల్ల మా ఊరు పొలాలన్నింటికీ పుష్కలంగా నీరు అందుతుంది. వ్యవయానికి ఇబ్బంది ఉండదు. ఒకప్పుడు ఊర్లోని రైతులందరూ ఈ చెరువు ఆధారంగానే వ్యవసాయం చేసేవారు. కాకపోతే కొంతమంది బోర్లు తీసుకున్నారు. కొన్ని చోట్ల బావులు కూడా ఉన్నాయి. ఇప్పుడు చేస్తున్న ఈ చెరువు పనుల వల్ల వాటికి నీరు అందుతుంది. బావిల్లో నీరు బాగా ఊరుతుంది. బోర్లలో బాగా నీరు పడుతుంది. ఈ పనులు చేయటం వల్ల అందరికీ మంచి జరుగుతుంది.

**పనులను పరిశీలించిన జాయింట్ కలెక్టర్**

పెందుర్తి మండలం, రాంపురంలో జలధార-జలహారతి కింద చేపట్టిన జెమ్మివానిచెరువు అభివృద్ధి పనులను జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి బుధవారం పరిశీలించారు. అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, రైతులతో ఆమె మాట్లాడారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పనులను నిర్దేశిత గడువులో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అందరూ సమన్వయం వహించి పనులను ప్రణాళికాయుతంగా చేయాలని చెప్పారు. ఆమెతో పాటు డ్వామా పీడీ నిర్మలాదేవి, ఏపీడీ ఆంజనేయులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# జైతవరంలో స్వచ్ఛ పదం



**అనకావల్లి , మే 06 ( మనం న్యూస్ ) :** చిడికాడ మండలంలోని, జైతవరం గ్రామం లో ప్రతి బుధవారం ప్రభుత్వం



స్వచ్ఛ పదం కార్యక్రమంలో భాగంగా గ్రామంలో కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామంలో పరిశుభ్రత పచ్చదనం, ఎక్కడ అపరిశుభ్యం లేకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని తడి చెత్త పొడి చెత్త వేరు చేసి దాన్ని ఎరువుగా వాడుకోవటానికి ఉపయోగపడుతుందని ఎంపీడీఓ హేమ సుందర్ అన్నారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. పరిసరాలు పరిశుభ్రత మనందరి బాధ్యత ప్రతి ఒక్కరు మరుగుదొడ్డి వాడండి నినాదాలు చేస్తే గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో కోటేశ్వరరావు పంచాయతీ కార్యదర్శి చండా వెంకటేశ్వరరావు సచివాలయ సిబ్బంది క్లాప్ మిత్రలు, గ్రామంలో ప్రజలు కార్యక్రమంలో పాల్గొన్నారు

## పెదజడుమూరు గ్రామంలో భూవివాదంపై సమన్వయ కమిటీ సమావేశం

**- వారసత్వ ఆస్తి పంపకాలపై సోదరుల మధ్య వివాదానికి పరిష్కార దిశగా చర్యలు**

**గూడెంకొత్తవీధి , మే 06 ( మనం న్యూస్ ) :** మండలంలోని పెదజడుమూరు గ్రామంలో సోదరులైన పిండి లక్ష్మణరావు, పిండి బాలకృష్ణల మధ్య కొనసాగుతున్న వారసత్వ భూమి పంపకాల వివాదంపై తహసిల్దార్ అన్నాజీ రావు బుధవారం సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు.గ్రామంలో కొంతకాలంగా కొనసాగుతున్న ఈ భూవివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించేందుకు అధికారులు ఇరుపక్షాలతో చర్చలు జరిపారు. సమావేశంలో ఇరువురు సోదరులు తమ పూర్వీకుల ఆస్తిని పరస్పర అంగీకారంతో పంచుకోవడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. దీనికి సంబంధించి వచ్చే వారం అధికారుల సమక్షంలో భూమి సర్వే నిర్వహించి, భూసరిహద్దులను గుర్తించి చట్టపరమైన విధానం లో భూమిని విభజించనున్నట్లు అధికారులు వెల్లడించారు. గ్రామంలో ఎలాంటి ఉద్రిక్త పరిస్థి



తులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టిన అధికారులు, ఇరుపక్షాలు శాంతియుతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రజలు కూడా అపోహలకు లోనుకాకుండా పరస్పర సహకారంతో సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సుధాకర్, ఎంపీడీవో రమణ బాబు, రెవెన్యూ, పోలీసు శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు. గ్రామ పెద్దలు, స్థానిక ప్రజాప్రతినిధులు కూడా సమావేశానికి హాజరై సమస్య పరిష్కారానికి సహకరించారు.

# విశాఖ రైల్వే జోన్ గెజిట్ నోటిఫికేషన్ విడుదల అభినందనీయం : మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగజగదీష్



**అనకాపల్లి , మే 06 ( మనం న్యూస్ ) :** ఆంధ్రప్రదేశ్, తెలంగాణ విభజించడం వలన విభజన చట్ట ప్రకారం ఆంధ్రప్రదేశ్ కు రైల్వే జోన్ కేటాయించారని, 11 సంవత్సరాల తర్వాత విశాఖపట్నం రైల్వే జోన్ గెజిట్ నోటిఫికేషన్ కేంద్ర ప్రభుత్వం విడుదల చేయడశీ లో ప్రధాన మోడీ రైల్వే శాఖమంత్రి అశ్విని వైష్ణవ్ ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవడం వల్ల రైల్వే జోన్ సాధ్యమైందని మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ధ నాగ జగదీశ్వరరావు అన్నారు. అలాగే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు, రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ సీఎం రమేష్ కు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. వాల్తేర్ డివిజన్ పునర్వ వ్యవస్థీకరణ లో భాగంగా పలాస, ఇచ్ఛాపురం వంటి కీలక సెక్షన్ల ను విశాఖ డివిజన్ లో విలీనం చేయడం ఉత్తరాంధ్ర రవాణా రంగ ముఖచిత్రం మారుస్తుందన్నారు. కొత్తగా ఏర్పాటైన విశాఖ, రాయగడ డివిజన్ ల మధ్య సమన్వయంతో రైల్వే జోన్ బలోపేతం అవుతుందన్నారు. దీంతో రాష్ట్ర అభివృద్ధి కి, ఉత్తరాంధ్ర పారిశ్రామిక విస్తరణకు ఇది దోహదం చేస్తుందని నాగ జగదీష్ అన్నారు. గత వైసిపి ప్రభుత్వం వల్ల రైల్వే జోన్ కు 55 ఎకరాల భూమి రైల్వే శాఖకు అప్పగించక పోవడం వల్ల ఆలస్యం జరగడం వల్ల వేలాది మందికి ఉద్యోగ అవకాశాలు కోల్పోయారని నాగ జగదీష్ పేర్కొన్నారు. విశాఖ జోన్ లో గుంతకల్లు, రాయచూరు, విజయవాడ, ఖమ్మం, నడికుడి, బీబీనగర్, రాయచూరు గద్వాల, కృష్ణ దేవరకద్ర మధ్య ప్రయాణికులకు సౌకర్యం, వ్యాపార, రవాణా సౌకర్యం మెరుగవుతుందని నాగ జగదీష్ వివరించారు. శ్రీ భోగలింగేశ్వరస్వామి దేవస్థాన చైర్మన్ కాండ్రేగుల సత్యనారాయణ మాట్లాడుతూ అసాధ్యాన్ని సుసాధ్యం చేయడం ప్రధాని మోడీ కే సాధ్యమన్నారు. కొత్త రైల్వే జోన్ ఏర్పాటు వల్ల విశాఖపట్నం రైల్వే హబ్ గా ఏర్పడుతుందన్నారు. దీనివల్ల కొత్త ట్రైన్ల తో పాటు, రైల్వే సేవలు కూడా మెరుగుపడతాయని, పారిశ్రామిక వాణిజ్య, పర్యాటక రంగాలకు ప్రాధాన్యత పెరుగుతుందన్నారు. ఈ రైల్వే జోన్ వల్ల యువతీ యువకులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు వస్తాయని సత్యనారాయణ అన్నారు. రాష్ట్ర వాణిజ్య విభాగ కార్యదర్శి ధనాల విష్ణు చౌదరి మాట్లాడుతూ విశాఖ రైల్వే జోన్ రావడం వల్ల ఈ ప్రాంత యువతి యువకులకు పారిశ్రామిక రవాణా రంగాల కు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని విష్ణు చౌదరి అన్నారు.

## మొక్కజొన్న రైతన్నలకు గిట్టుబాటు ధర కల్పించాలి



**మునగపాక , మే 06 ( మనం న్యూస్ ) :** అనకాపల్లి జిల్లా యలమంచిలి నియోజకవర్గం మునగపాక మండలం మునగపాక గ్రామంలో మొక్కజొన్న పంటను పండించిన రైతులను కలిసి వారి సమస్యలను తెలుసుకుంటూ ఏపీ రైతు సంఘం నాయకులు మాట్లాడారు. ఈ సందర్భంగా రైతులు తమ పంటను చూపిస్తూ ప్రస్తుతం సరైన గిట్టుబాటు ధర లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ కాలంలో మొక్కజొన్నకు మెరుగైన ధరలు లభించాయని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో పరిస్థితి దిగజారిందని తెలిపారు. ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం నాయకులు కర్రి అప్పారావు , ఎస్ బ్రహ్మాజీ మాట్లాడుతూ రైతన్నలు పడుతున్న కష్టాలు చూస్తుంటే బాధ కలుగుతోందన్నారు... రైతుల చెమటతో పండించిన పంటకు సరైన ధర రాకపోవడం అన్యాయమ తీరని అన్యాయమని అన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం రైతుల సమస్యలను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని,ఆరోపించారు.అలాగే కేంద్ర ప్రభుత్వం,పక్క రాష్ట్రం తెలంగాణలోని మొక్కజొన్నకు కేజీ 24 రూపాయలు ఇస్తూ ఉంటే ,కానీ మధ్యవర్తుల ద్వారా కేజీ 16ఒ17 రూపాయలు కొనుగోలు చేస్తున్నారు.కానీ ప్రభుత్వం కొనడం లేదు దీనివల్ల రైతన్నలకు నష్టం కలుగుతుంది.మొక్కజొన్న రైతన్నలకు వెంటనే గిట్టుబాటు ధర ప్రకటించి,కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోకపోతే ఉద్యమాలకు దిగాల్సి వస్తుందని ఏపీ రైతు సంఘం నాయకులుహెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆడారి జగన్నాథరావు, ఆడారి సత్యనారాయణ, వేగి శ్రీను పలువురు రైతులు తమ సమస్యలను రైతుసంగం నాయకుల దృష్టికి తీసుకువచ్చారు మరియు స్థానిక రైతులు,గ్రామ పెద్దలు

## ఓటిపి లతో గ్యాస్ కష్టాలు.. ప్రజలను ఆకలితో ఉంచొద్దు : అమర్

**పాడేరు రూరల్ , మే 06 ( మనం న్యూస్ ) :** అల్లూరి జిల్లాలో గ్యాస్ వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఓటీపీ విధానం పేరుతో ప్రజలను ఆకలితో పస్తులుంచొద్దని ఎఐటీయూసీ జిల్లా అధ్యక్షులు అమర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పత్రికా ప్రకటనలో ఆయన మాట్లాడుతూ దేశంలో ఎల్ టి జి కొరత లేదని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెబుతున్నప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో గ్యాస్ సిలిండర్లు అందక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. బ్లాక్ మార్కెట్ నియంత్రణ పేరుతో ఓటీపీ , ఇ – కేవైసీ విధానాలు అమలు చేయడంతో సాంకేతిక లోపాలు తలెత్తి వినియోగదారులకు సిలిండర్లు అందడం లేదన్నారు.

ఓటీపీ లు రాక, కాల్ సెంటర్ స్పందించక ప్రజలు రోజులు తరబడి ఎదురుచూడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణాల్లో 25 రోజులకు, గ్రామీణ ప్రాంతాల్లో 45 రోజులకు మాత్రమే రిఫిల్ బుకింగ్ అవకాశం ఇవ్వడం సరైన పద్ధతి కాదన్నారు. కుటుంబాల్లో సభ్యులు ఎక్కువగా ఉండటం, వేసవి సెలవుల్లో బంధువులు రావడం వల్ల గ్యాస్ త్వరగా అయిపోతుందని చెప్పారు.

## క్రీడల ప్రోత్సాహానికే వేసవి శిక్షణా తరగతులు



**అనకాపల్లి , మే 06 ( మనం న్యూస్ ) :** క్రీడలు మానసిక ఉత్తేజాన్ని కలిగిస్తాయని విద్యార్థుల భవిష్యత్తుకి మార్గదర్శకం చూపుతాయని.. ఆ కారణం గానే ప్రభుత్వం ఈ వేసవి శిక్షణ తరగతులు ప్రారంభించాయని జార్జ్ క్లబ్ అధ్యక్షులు బిఎస్ఎన్ కే జోగి నాయుడు,సెక్రెటరీ బుద్ద కాశి మాస్టారు పేర్కొన్నారు. స్థానిక జార్జ్ క్లబ్ జిమ్ తరుపున వెయిట్ లిఫ్టింగ్ శిక్షణా తరగతులు జిమ్ కోచ్ ఎంఎన్ఎస్ అప్పారావు ఆధ్వర్యంలో ప్రారంభమయ్యాయి ఈ సందర్భంగా బుధవారం ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జోగి నాయుడు, కాశి విశ్వేశ్వరరావు (కాశి మాస్టారు) విచ్చేశారు. విద్యార్థులకు జిమ్ కోచ్ నేషనల్ వెయిట్ లిఫ్టర్, స్టేట్ వెయిట్ లిఫ్టింగ్ రిఫరీ ఎంఎన్ఎస్ అప్పారావు వెయిట్ లిఫ్టింగ్ పై శిక్షణ ఇచ్చారు. అనంతరం ముఖ్య అతిథులు మాట్లాడుతూ 90 సంవత్సరాల క్రితం జార్జ్ క్లబ్ ప్రారంభించామని క్రీడల అభివృద్ధి కోసం కమిటీ నిర్ణయించుకుని 20 సంవత్సరాల క్రితం జిమ్ ఏర్పాటు చేశామ న్నారు. మా జిమ్ కేవలం సభ్యులకు మాత్రమే కాకుండా ఇతరులకు కూడా అవకాశం కల్పిస్తున్నామన్నారు. గత మూడు సంవత్సరాలనుండి క్రీడా శాఖ,ప్రభుత్వ సహకారంతో వేసవి శిక్షణా తరగతులు జరుగుతున్నాయన్నారు.మే ఒకటి నుండి ప్రారంభమైన ఈ వెయిట్ లిఫ్టింగ్ శిక్షణ తరగతులు మే 31 వరకు జరుగుతాయి అని చెప్పారు. ఈ కార్యక్రమంలో క్లబ్ మాజీ కోశాధికారి కేవీఎల్ గణేష్, విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయులు పీల శ్రీనివాసరావు, దాడి ఈశ్వరరావు, దాడి బుజ్జి, డాక్టర్ గాంధీ, విద్యార్థులు క్లబ్ మెంబర్లు పాల్గొన్నారు

## ప్రజా పోరాటాల ఫలితమే రైల్వే జోన్

**కంచరపాలెం, మే 06 ( మనం న్యూస్ ) :** విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ ప్రారంభానికి రైల్వే శాఖ గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయడాన్ని సిపిఎం పార్టీ విశాఖ జిల్లా కమిటీ స్వాగతిస్తున్నదని సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం. జగ్గు నాయుడు తెలిపారు. ఈ మేరకో పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ సిపిఎం, వామపక్ష పార్టీలు, ప్రజాసంఘాలు మేధావులు , అభివృద్ధి కాముకులు, ప్రజల సుదీర్ఘ పోరాట ఫలితమే ఈ రైల్వే జోన్ అని ఆయన అన్నారు. 2014 ఆంధ్ర ప్రదేశ్ పునర్విభజన చట్టం షెడ్యూల్ 13 (8)లో ఇచ్చిన హామీ ప్రకారం ఈ రైల్వే జోన్ ఏర్పాటు చేయవలసి ఉందని, కాని కేంద్రంలో తరువాత అధికారం చేపట్టిన బిజెపి ప్రభుత్వం కావాలని విశాఖకు ద్రోహం చేస్తూ కాలయాపన చేస్తూ వచ్చిందని తెలిపారు. రైల్వే జోన్ ఏర్పాటు ప్రకటించినా, విశాఖ ప్రజలకు కేంద్ర మోడీ ప్రభుత్వ ద్రోహం, కూటమి ప్రభుత్వ అవకాశవాదం కొనసాగడం ఆందోళనకరం అన్నారు. దేశంలోని టాప్ లోడింగ్ డివిజన్లో వాల్తేర్ రైల్వే డివిజన్ ఒకటని ఈ డివిజన్లోని కొత్తవలస కిరండూల్ (కేకే లైన్ )అత్యంత కీలకమైంది అన్నారు. వాల్తేర్ డివిజన్ 2025- 26 ఆర్థిక సంవత్సరంలో 11598.07 కోట్ల రూపాయల ఆదాయం సమకూర్చిందన్నారు. గత ఆర్థిక సంవత్సరం కన్నా 17 శాతం ఆదాయం పెరిగిందని, 2025- 26 ఆర్థిక సంవత్సరంలో 78. 464 మిలియన్ టన్నుల సరుకు రవాణా చేసిందన్నారు. దేశంలోనే రెండవ ఊటీగా ప్రసిద్ధిగాంచిన ప్రఖ్యాత పర్యాటక కేంద్రం అరకు, బొర్రా గుహలు ఈ కేకే లైన్ పరిధిలోనే ఉన్నాయన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 3 కోట్ల 34 లక్షల మంది పర్యాటకులు, ప్రయాణికుల ద్వారా 881.37 కోట్ల రూపాయల ఆదాయం ఆర్జించిందన్నారు. కేకే లైన్ ను తన రాజకీయ ప్రయోజనాల కోసం కేంద్ర మోడీ ప్రభుత్వం ఒరిస్సా రాష్ట్రంలోని రాయఘడ్ డివిజన్ కు తరలించుకు పోవడం రాష్ట్రానికి ద్రోహం చేయడమే అన్నారు. తక్షణమే కేకే లైన్ , అరకు ప్రాంతాలను విశాఖ డివిజన్ (పాత వాల్తేరు డివిజన్) లోనే కొనసాగించే చర్యలు చేపట్టాలని జగ్గు నాయుడు డిమాండ్ చేశారు. స్థానికుల కష్టాలు తీరేందుకు విశాఖలోనే రైల్వే రిక్రూట్మెంట్ బోర్డ్ కార్యాలయాన్ని ఏర్పాటు చేసే విధంగా కేంద్రంపై ఒత్తిడి తేవాలని పిలుపునిచ్చారు. లేని పక్షంలో ప్రజాందోళన తప్పదని హెచ్చరించారు.

## ఉద్యోగ విరమణ చేసిన హోంగార్డుకు ఆర్థిక భరోసా

**- రూ.4.03 లక్షల చెక్కు అందజేత : జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి**



**శ్రీకాకుళం , మే 06 ( మనం న్యూస్ ) :** జిల్లా పోలీసు శాఖలో హోంగార్డుగా విశేష సేవలందించి ఇటీవల ఉద్యోగ విరమణ చేసిన పెద్దింటి శంకర్ రావుకు ఆర్థిక సహాయంగా రూ. 4.03 లక్షల చెక్కును జిల్లా ఎస్పీ శ్రీ కె.వి. మహేశ్వర రెడ్డి బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో అందజేశారు.జిల్లాలో విధులు నిర్వహిస్తున్న హోంగార్డు సిబ్బంది అంతా స్వచ్ఛందంగా తమ ఒక్క రోజు డ్యూటీ అలవెన్సును విరాళంగా సమకూర్చడం ద్వారా ఈ మొత్తాన్ని సేకరించడం జరిగింది. ఉద్యోగ విరమణ చేసిన లేదా విధి నిర్వహణలో మరణించిన హోంగార్డుల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ఇటువంటి సంక్షేమ కార్యక్రమం చేపట్టడం విశేషం. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మహేశ్వర రెడ్డి మాట్లాడుతూ, శంకర్ రావు పోలీసు శాఖలో అంకితభావంతో, నిబద్ధతతో సేవలందించారని ప్రశంసించారు. ఉద్యోగ విరమణ అనంతరం ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ, కుటుంబ సభ్యులతో సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు.హోంగార్డు సిబ్బంది స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ ఒక్క రోజు డ్యూటీ అలవెన్సును అందించడం అభినందనీయమని, ఇటువంటి చర్యలు పోలీసు కుటుంబంలో ఐకమత్యాన్ని పెంపొందించడమే కాకుండా, అవసర సమయంలో పరస్పరం అండగా ఉండే భావనను బలపరుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శంకర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు భూములలో మట్టి నమూనాల సేకరణ - శాస్త్రవేత్తల భూసార సర్వే


**కశింకోట , మే 06 ( మనం న్యూస్ ) :** పి. సోమవరం గ్రామంలో వ్యవసాయ అభివృద్ధి దిశగా కీలకమైన చర్యగా భూసార సర్వే కార్యక్రమాన్ని ఆర్ ఏ డబ్ల్యు ఈ పి విద్యార్థులు, శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ శాస్త్రవేత్త డా.డి.ఉమా మహేశ్వరరావు ప్రధానంగా పాల్గొని రైతులకు మార్గదర్శనం చేశారు. మట్టి శాస్త్ర విభాగానికి చెందిన డా.ఎ.శిరీష కూడా పాల్గొని మట్టి విశ్లేషణకు సంబంధించిన సాంకేతిక సూచనలు అందించారు. ఈ భూసారా సర్వేలో భాగంగా రైతుల పొలాల నుండి మట్టి నమూనాలను సేకరించి, వాటి భౌతిక, రసాయన లక్షణాలను విశ్లేషించేందుకు చర్యలు చేపట్టారు. మట్టి యొక్క సారాన్ని అంచనా వేసి, తగిన ఎరువుల వినియోగం, పంటల ఎంపిక, నేల ఆరోగ్యం మెరుగుపర్చే విధానాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డా. ఉమా మహేశ్వరరావు మాట్లాడుతూ, “భూసార పరీక్షలు రైతులకు సరైన పంటలు ఎంచుకోవడంలో, ఎరువుల ఖర్చు తగ్గించడంలో ఎంతో ఉపయోగపడతాయి” అని తెలిపారు. డా. ఎ. శిరీష మట్టి నమూ నాల సేకరణలో పాటించాల్సిన జాగ్రత్తలు, విశ్లేషణ ద్వారా లభించే ప్రయోజనాలను రైతులకు వివరించారు. ఆర్ఏ డబ్ల్యు ఈపి విద్యార్థులు రైతులతో నేరుగా మమేకమై, మట్టి నమూనాలు సేకరించే విధానం వాటి ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా రైతులు తమ పొలాల మట్టిపై సరైన అవగాహన పొందడంతో పాటు, భవిష్యత్తు లో అధిక దిగుబడులు సాధించేందుకు మార్గదర్శకత్వం పొందారు. గ్రామ రైతులు ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, ఇలాంటి శాస్త్రీయ సేవలు మరింతగా కొనసాగించాలని కోరారు.

## నేపాల్ లో ఎవరెస్ట్ బేస్ క్యాంప్ ను అధిరోహించిన జోగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విభిన్న ప్రతిభ గల విద్యార్థి లెక్కల హరి శ్రీ దుర్గా ప్రసాద్



**గొలుగొండ , మే 06 ( మనం న్యూస్ ) :** ఈ రోజు జోగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 5364 మీటర్లు ఎత్తు గల ఎవరెస్ట్ బేస్ క్యాంపు ను అధిరోహించిన ప్రత్యేక అవసరాలు గల విద్యార్థి లెక్కల హరి శ్రీ దుర్గా ప్రసాద్ ను గొలుగొండ మండల విద్యాశాఖాధికారి -2 జి. క్రిష్ణ ప్రసాద్, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు వి. నాగ భూషణం సమక్షంలో ప్రత్యేక ఉపాధ్యాయులు తమ్మిల మాణిక్యం ఆధ్వర్యంలో ఘనముగా శుభాశీస్సులు తెలియజేస్తూ,అభినందించడం జరిగింది.. లెక్కల హరి శ్రీ దుర్గా ప్రసాద్ మొదట జోనల్ స్థాయిలో ఎన్టీఆర్ స్టేడియం అనకాపల్లి లో సెలెక్ట్ అయ్యి, రాష్ట్ర స్థాయిలో కడప గండికోటలో నెల రోజులు ట్రైనింగ్ పొంది సెలెక్ట్ అయ్యి జాతీయ స్థాయిలో హిమాలయ పర్వత ప్రాంతాల్లో లఢక్ లో -5 డిగ్రీ వాతావరణములో కఠినమైన శిక్షణ తీసుకోవడం జరిగింది. అనంతరం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ గారు రాష్ట్ర స్థాయిలు సెలెక్ట్ అయిన ఈ 21 దివ్యాంగ విద్యార్థులు బృందాన్ని అభినందించి ప్రోత్సహించడం జరిగింది.ఈ సందర్భంగా విద్యా శాఖ మంత్రి లోకేష్ ప్రతీ ఒక్కరి జీవితములో ఛాలెంజ్ ఉంటాయని, దానిని అదిగమించడానికి దేవుడు ఒక్క అవకాశం ఇస్తాడని యు, దానిని సద్వినియోగం చేసుకుంటే ఉన్నత శిఖరాలు చేరుకుంటారని, ప్రపంచాన్ని జయించవచ్చని తెలియజేశారు. అనంతరం నేపాల్ లో గల ఎవరెస్ట్ బేస్ క్యాంప్ అధిరోహణ నిమిత్తం రాష్ట్రం నుండి 21 మంది దివ్యాంగు విద్యార్థులు గత నెల 15వ తేదీన బయలుదేరడం జరిగింది. 15 రోజులు సాహస యాత్ర పూర్తి చేసుకుని శిఖరాగ్రం మీద ఆంధ్రప్రదేశ్ యొక్క సమగ్ర సమగ్ర శిక్ష లోగోను మరియు భారత జాతీయ జెండాను గర్వంగా ఎగరవేయడం జరిగింది. ప్రత్యేక ఉపాధ్యాయులు టి .మాణిక్యం , ప్రధానోపాధ్యాయులు వి. నాగభూషణం, సహచరు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినీయలు ,భవిత ఉపాధ్యాయులు అజిమత్, రమణి,అనకాపల్లి జిల్లా సమగ్ర శిక్ష సహిత విద్య సమన్వయకర్త బి రామకృష్ణ నాయుడు, అనకాపల్లి జిల్లా డీఈ వో జి.అప్పారావు నాయుడు వారి ప్రోత్సాహంతో ఈ యాత్రను పూర్తి చేశానని దివ్యాంగ విద్యార్థి తెలియజేశాడు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తూ , మరియు గ్రామ పెద్దలు కూడా సంతోషాన్ని వెలిబుచ్చారు. కృషి పట్టుదల ఉంటే ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చు అనియు ప్రధానోపాధ్యాయులు వి నాగభూషణం, ప్రత్యేక ఉపాధ్యాయులు టి. మాణిక్యం తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి -2 క్రిష్ణ ప్రసాద్, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు నాగభూషణం, సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయులు రామరాజు, సి ఆర్ పి రామకృష్ణ పాల్గొన్నారు.

## మినీ బస్సును ఢీకొన్న బైక్..యువకుడికి తీవ్ర గాయాలు



**ఆనందపురం, మే 06 ( మనం న్యూస్ ) :** ఆనందపురం మండలంలోని భీమిలి క్రాస్ రోడ్ వద్ద బుధవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదం కలకలం రేపింది. ఆనందపురం నుండి విశాఖపట్నం వైపు వెళ్తున్న మినీ బస్సును, వెనుక నుంచి వేగంగా వచ్చిన మోటార్ సైకిల్ బలంగా ఢీకొట్టింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, మే 6 ఉదయం సుమారు 6:30 గంటల సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. మినీ బస్సు (ఏపీ 39 యూ డబ్ల్యూ 7483) భీమిలి వైపు మలుపు తిరుగుతుండగా, అదే దిశలో వస్తున్న మోటార్ సైకిల్ (ఏపీ 30 ఏఎల్ 5658) అదుపు తప్పి బస్సును ఢీకొట్టింది. ఢీకొన్న ప్రభావంతో బైక్ నడుపుతున్న ఇబ్రహీం (35), శ్రీకాకుళం నివాసి, దవడ మరియు పెదవుల వద్ద తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే స్పందించిన స్థానికులు అత్యవసర సేవలకు సమాచారం అందించారు. ఘటనాస్థలానికి చేరుకున్న అంబులెన్స్ సిబ్బంది గాయపడిన వ్యక్తిని తక్షణమే గాయత్రి ఆస్పత్రికి తరలించారు. వైద్యుల ప్రకారం బాధితుడికి ప్రాణాపాయం లేకపోయినా, గాయాలకు కుట్లు వేయాల్సి ఉందని సమాచారం. మినీ బస్సు డ్రైవర్ గుండు రమణ (45), మరికవలస నివాసి, ప్రమాదం నుంచి సురక్షితంగా బయటపడ్డాడు. ఈ ఘటన కారణంగా కొద్దిసేపు ఉద్రిక్తత నెలకొన్నప్పటికీ ట్రాఫిక్‌కు ఎటువంటి అంతరాయం కలగలేదు. పోలీసులు కేసు నమోదు చేసి, ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేపట్టారు. వేగం, నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణమై ఉండొచ్చని ప్రాథమికంగా భావిస్తున్నారు.

## రిమాండ్ ఖైదీ నామాలకు ఏడాది జైలు శిక్ష

**విశాఖపట్నం, మే 06 ( మనం న్యూస్ ) :** రిమాండ్ ఖైదీకి ఏడాది జైలు శిక్ష విధిస్తూ చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఎం ప్రదీప్ కుమార్ బుధవారం తీర్పునిచ్చారు. సెంట్రల్ జైలు, ఎన్టీఆర్ జిల్లాకు చెందిన రిమాండ్ ఖైదీ నామాల నాగరాజు (35) 1 సంవత్సరం కఠిన కారాగార శిక్ష మరియు రూ. 6,000/- జరిమానా విధించారు. సీనియర్ అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ మైలపిల్లి ఆదినారాయణ తెలిపిన వివరాల ప్రకారం, నిందితుడు ఐపిసి సెక్షన్ 307 కింద రిమాండ్ ఖైదీగా జైలులో ఉన్నాడు. నిందితుడిని వైద్య చికిత్స నిమిత్తం కేజీ ఆస్పత్రికి తరలించారు.2025 మే 8న, ఉదయం 8 గంటలకు ఎస్కార్ట్ సిబ్బంది నిందితులను అల్పాహారం కోసం అనుమతించారు. జైలు సిబ్బంది ప్రతిఘటనతో అకస్మాత్తుగా ఆసుపత్రి నుండి పారిపోయారు. ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ కోన ఆనందరావు ఐ టౌన్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఎస్ ఐ కె శ్రీనివాసరావు దర్యాప్తు చేసి చార్జిషీట్ దాఖలు చేశారు. సీనియర్ అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ మైలపిల్లి ఆదినారాయణ సెక్షన్ 262 భారతీయ న్యాయ సంహిత 2023 కింద నిస్సందేహంగా నేరాన్ని నిరూపించారు.

# వేసవి తాపాన్ని తీరుస్తున్న ఐస్ ఆపిల్.. జోరుగా ముంజల విక్రయాలు



**భీమునిపట్నం, మే 06 ( మనం న్యూస్ ) :** ఎండలు మండిపోతుండటంతో నగరవాసులు చలువ చేసే పదార్థాల వైపు మొగ్గు చూపుతున్నారు. ఈ క్రమంలోనే ప్రకృతి ప్రసాదించిన తాటి ముంజలకు మార్కెట్‌లో భారీ గిరాకీ పెరిగింది. మధురవాడ, భీమిలి పరిసర ప్రాంతాలలో ముంజల విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. భీమిలి బీచ్ రోడ్, తగరపువలస నుంచి విశాఖపట్నం వరకు జాతీయ రహదారి పొడవునా తాటి ముంజల విక్రయదారులు కనిపిస్తున్నారు. ముఖ్యంగా జూపార్క్, ఎండాడ జంక్షన్, మధురవాడ, కొమ్మాది, ఆనందపురం జంక్షన్లలో విక్రయాలు అధికంగా సాగుతున్నాయి. ప్రయాణికులు తమ వాహనాలను నిలిపి మరీ వీటిని ఆసక్తిగా కొనుగోలు చేస్తున్నారు.? భీమిలి, ఆనందపురం, పద్మనాభం మండలాల్లోని వందలాది మంది గీత కార్మికులకు ఈ సీజన్ ప్రధాన ఉపాధి వనరుగా మారింది. భోగాపురం, ఆనందపురం, అనంతవరం, మద్ది, పేకేరు వంటి గ్రామాల నుంచి గీత కార్మికులు ముంజలను సేకరించి నగరంలోని వివిధ ప్రాంతాలకు తరలిస్తున్నారు. రోజుకు సుమారు 2,000 వరకు ఆదాయం లభిస్తోందని, ఖర్చులు పోను1,500 వరకు నికర లాభం మిగులుతోందని గీత కార్మికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సాధారణంగా ఏప్రిల్ నుంచి జూన్ వరకు ఈ విక్రయాలు సాగుతాయి. తాటికాయ రూ. 5, డజను ముంజలు రూ. 30 నుంచి రూ. 50 వరకు విక్రయిస్తున్నారు. వేసవిలో తాటి ముంజలు తినడం వల్ల శరీరం చల్లబడటమే కాకుండా, డీహైడ్రేషన్ బారి నుంచి ఉపశమనం లభిస్తుంది. అందుకే వీటిని కొనడానికి ప్రజలు ఆసక్తి చూపుతున్నారు.

# విద్యాసంస్థల బస్సులపై కఠిన తనిఖీలు..భద్రతా లోపాలపై చర్యలు



**ఆనందపురం:, మే 06 ( మనం న్యూస్ ) :** విశాఖపట్నం జిల్లాలో విద్యాసంస్థల బస్సులపై ప్రత్యేక తనిఖీలు కొనసాగుతున్నాయి. ఈ మేరకు డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ మణికుమార్ బుధవారం విడుదల చేసిన ప్రకటనలో వివరాలు వెల్లడించారు. ఏప్రిల్ 28 నుంచి ఇప్పటి వరకు జిల్లాలో మొత్తం 1,250 విద్యా సంస్థల బస్సుల్లో 368 బస్సులను అధికారులు తనిఖీ చేసినట్లు తెలిపారు. ఈ తనిఖీలలో 76 బస్సులు నిర్దేశిత భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా లేనట్లు గుర్తించామని చెప్పారు. భద్రతా లోపాలు ఉన్న బస్సులకు సంబంధిత విద్యాసంస్థలకు నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. ఒక వారం రోజుల్లో లోపాలను సరిచేసుకుని, సంబంధిత మోటార్ వాహన పరిశీలకుల సమక్షంలో డీటీసీ కార్యాలయంలో వాహనాలను సమర్పించాలని ఆదేశించినట్లు పేర్కొన్నారు. విద్యార్థుల భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండదని, నిర్లక్ష్యం ప్రదర్శించిన యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకుంటామని డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ హెచ్చరించారు. జిల్లాలో తనిఖీలు మరింత కఠినంగా కొనసాగుతాయని స్పష్టం చేశారు.

# జిల్లాలో విద్యాసంస్థల బస్సుల పై ప్రత్యేక తనిఖీలు

**విశాఖపట్నం, మే 06 ( మనం న్యూస్ ) :** విశాఖపట్నం జిల్లాలో విద్యాసంస్థల బస్సులపై కొనసాగుతున్న ప్రత్యేక తనిఖీలలో భాగంగా ఏప్రిల్ 28 నుంచి ఇప్పటి వరకు మొత్తం 1,250 బస్సులలో 368 బస్సులను తనిఖీ చేసినట్లు డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ మణికుమార్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ తనిఖీలలో 76 బస్సులు నిర్దేశిత భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా లేనట్లు గుర్తించామన్నారు.

సంబంధిత విద్యాసంస్థలకు నోటీసులు జారీ చేసి, లోపాలను వారం రోజుల్లో సరిచేసుకొని, సంబంధిత ఎంవీఐ/ఏఎంవీఐ సమక్షంలో డీటీసీ కార్యాలయంలో వాహనాలను సమర్పించాలని ఆదేశించామని చెప్పారు. భద్రతా ప్రమాణాల విషయంలో ఎలాంటి రాజీ ఉండదని, నిర్లక్ష్యం కనబరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన ప్రకటన ద్వారా హెచ్చరించారు.

# ఈసాయి ఫార్మాస్యూటికల్స్ పిల్లల శస్త్రచికిత్స విభాగానికి 4.5 లక్షల విరాళం

**విశాఖపట్నం, మే 06 ( మనం న్యూస్ ) :** కేజీహెచ్ లో పిల్లల ఆరోగ్య సేవలను మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో, ఈసాయి ఫార్మాస్యూటికల్స్ పిల్లల శస్త్రచికిత్స విభాగానికి ?4,50,000 (నాలుగు లక్షల యాభై వేల రూపాయలు మాత్రమే) విరాళంగా అందించింది. ఈ విరాళం ద్వారా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడం, అవసరమైన వైద్య పరికరాలను సమకూర్చడం, అలాగే శస్త్రచికిత్స అవసరమయ్యే చిన్నారుల చికిత్స సౌకర్యాలను అభివృద్ధి చేయడం లక్ష్యంగా పెట్టుకున్నారు. యువ రోగుల ఆరోగ్య ఫలితాలను మెరుగు పరచడంలో మరియు కార్పొరేట్ సామాజిక బాధ్యతను నెరవేర్చడంలో ఈసాయి ఫార్మాస్యూటికల్స్ యొక్క నిరంతర కట్టుబాటును

ఈ కార్యక్రమం ప్రతిబింబిస్తోంది. కింగ్ జార్జ్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఐ. వాణి , డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ రాధాకృష్ణ ,పిల్లల శస్త్రచికిత్స విభాగాధిపతి ప్రొఫెసర్ డాక్టర్ జి. రాజేంద్ర ప్రసాద్, పిల్లల శస్త్రచికిత్స విభాగం ప్రొఫెసర్ డాక్టర్ జె. భాస్కర్ రెడ్డి కింగ్ జార్జ్ హాస్పిటల్ పిల్లల శస్త్రచికిత్స విభాగం ఈ విరాళానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఇలాంటి సహకారం ద్వారా వైద్య సేవల నాణ్యత మెరుగుపడి, ఆధునిక వైద్య విధానాలను అమలు చేయడానికి ఎంతో తోడ్పడుతుందని వారు పేర్కొన్నారు.

ఈసాయి ఫార్మాస్యూటికల్స్ ప్రతినిధులు గిరీష్ దీక్షిత్, మదన్ మోహన్ జోసెఫ్ కిరణ్ మాట్లాడుతూ, చిన్నారుల ఆరోగ్యం సంక్షేమంపై ప్రత్యక్ష ప్రభావం చూపే ఈ మహత్తర కార్యక్రమంలో భాగస్వాములు కావడం తమకు గౌరవంగా భావిస్తున్నామని తెలిపారు. సమాజంలో సార్థకమైన మార్పు తీసుకువచ్చే ఆరోగ్య సంస్థలు మరియు కార్యక్రమాలకు తమ మద్దతు ఎల్లప్పుడూ కొనసాగుతుందని వారు పునరుద్ఘాటించారు. ఈ భాగస్వామ్యం ద్వారా ఆరోగ్య మౌలిక వసతులను మరింత బలోపేతం చేసి, చిన్నారుల రోగులకు మెరుగైన వైద్య సహాయం అందించే దిశగా ఒక ముఖ్యమైన ముందడుగు పడింది.

# పెదజడుమూరు గ్రామంలో భూవివాదంపై సమన్వయ కమిటీ సమావేశం

- వారసత్వ ఆస్తి పంపకాలపై సోదరుల మధ్య వివాదానికి పరిష్కార దిశగా చర్యలు



**గూడెంకొత్తవీధి , మే 06 ( మనం న్యూస్ ) :** మండలంలోని పెదజ డుమూరు గ్రామంలో సోదరులైన పిండి లక్ష్మణరావు, పిండి బాలకృష్ణల మధ్య కొనసాగుతున్న వారసత్వ భూమి పంపకాల వివాదంపై తహసిల్దార్ అన్నాజీ రావు బుధవారం సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. గ్రామంలో కొంతకాలంగా కొనసాగుతున్న ఈ భూవివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించేందుకు అధికారులు ఇరుపక్షాలతో చర్చలు జరిపారు. సమావేశంలో ఇరువురు సోదరులు తమ పూర్వీకుల ఆస్తిని పరస్పర అంగీకారంతో పంచుకోవడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. దీనికి సంబంధించి వచ్చే వారం అధికారుల సమక్షంలో భూమి సర్వే నిర్వహించి, భూసరిహద్దులను గుర్తించి చట్టపరమైన విధానంలో భూమిని విభజించనున్నట్లు అధికారులు వెల్లడించారు. గ్రామంలో ఎలాంటి ఉద్రిక్త పరిస్థితులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టిన అధికారులు, ఇరుపక్షాలు శాంతియుతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రజలు కూడా అపోహలకు లోనుకాకుండా పరస్పర సహకారంతో సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సుధాకర్, ఎంపీడీవో రమణ బాబు, రెవెన్యూ, పోలీసు శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు. గ్రామ పెద్దలు, స్థానిక ప్రజాప్రతినిధులు కూడా సమావేశానికి హాజరై సమస్య పరిష్కారానికి సహకరించారు.

# అగ్రరాజ్యంగా ప్రపంచంలో తీర్చిదిద్దడమే ప్రధాన మంత్రి ధ్యేయం



**లావేరు, మే 06 ( మనం న్యూస్ ) :** ప్రపంచ దేశాల్లో భారత దేశాన్ని అగ్రగామిగా తీర్చిదిద్దాలని ప్రధానమంత్రి ముఖ్య సంకల్పమని ఆంధ్ర రాష్ట్ర బిజెపి పార్టీ అధ్యక్షులు పివిఎన్ మాధవ్ తెలిపారు ఈరోజు స్థానిక శాసన సభ్యులు ఎమ్మెల్యే నడుకుదీటి ఈశ్వర రావు ఆధ్వ ర్యంలో తనయుడైన తేజ బాబు నిర్వ హించిన కార్య క్రమానికి పండిట్ దీన్ దయ లా ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ 2026 భాగంగా ఎన్ ఈ ఆర్ స్కూల్ ఆఫ్ ఎక్సెన్స్ లో ప్రారంభించిన కార్యక్రమానికి హాజరయ్యారు

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి కార్యకర్తలు కష్టపడి పని చేస్తే తప్పకుండా రాష్ట్రంలో విజయం సాధిస్తామని తెలిపారు అదేవిధంగా బూత్ లెవెల్ ఆఫీసర్లు దిశ దిశ కొన్ని అంశాలను కార్యకర్తలకు తెలిపారు దేశాన్ని రక్షించడం కోసం నైవంచన లేకుండా ప్రధానమంత్రి కష్టపడుతున్నారని చెప్పారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఆంధ్ర రాష్ట్రంలో బిజెపి మరింత మెరుగుపడుతుందని హామీ ఇచ్చారు అదేవిధంగా స్థానిక ప్రజలు నాకు బిజెపి పార్టీ ఎమ్మెల్యేగా గెలిపించినందుకు ప్రజలకు రుణపడి ఉంటానని కొనియాడారు అదే విధంగా నియోజకవర్గంలో యువతకు ఉపాధి కల్పన జేయంగా పనిచేస్తున్నానని చెప్పారు ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు సిరిపురం తేజేశ్వర రావు రాష్ట్ర బిజెపి పార్టీ ఉపాధ్యక్షులు పైడి వేణుగోపాలం పాల్గొన్నారు

# కిషోర్ బాలికల సమస్యలపై కళాజాత



**చింతపల్లి, మే 06 ( మనం న్యూస్ ) :** మనం న్యూస్ కిషోర్ బాలికలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై గ్రామీణ ప్రజల్లో అవగాహన కల్పించేందుకు బుధవారం చింతపల్లి మండలంలో కళాజాత కార్యక్రమాలు నిర్వహించారు. వేసవి సెలవుల ప్రత్యేక శిక్షణా కార్యక్రమం 'కిషోర్ వికాసం 2026'లో భాగంగా ఈ కార్యక్రమాన్ని ఐసిడిఎస్ ఆధ్వర్యంలో చేపట్టారు. ముందుగా తమ్మింగుల సచివాలయ కార్యాలయంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, స్థానిక గ్రామస్తులతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కిషోర్ బాలికల ఆరోగ్యం, విద్య, భద్రత వంటి అంశాలపై చర్చించారు. ముఖ్యంగా పోషకాహార లోపం వల్ల బాలికల్లో ఏర్పడే ఆరోగ్య సమస్యలు, బాల్య వివాహాల దుష్పరిణామాలు, చైల్డ్ ట్రాఫికింగ్ ప్రమాదాలు వంటి విషయాలను వివరించారు. అనంతరం చింతపల్లి సంత జంక్షన్‌లో నిర్వహించిన కళాజాత కార్యక్రమాలు ప్రజలను ఆకట్టుకున్నాయి. సాంప్రదాయ పాటలు, నాటికల రూపంలో సామాజిక సమస్యలను ప్రస్తావిస్తూ కళాకారులు సందేశాన్ని సమర్థంగా అందించారు. బాల్య వివాహాలను అరికట్టడం, బాలికల విద్యను ప్రోత్సహించడం, సమతుల్య ఆహారం తీసుకోవడం వంటి అంశాలపై ప్రజల్లో చైతన్యం కల్పించారు. ఈ కార్యక్రమానికి స్థానిక సెక్టార్ సూపర్వైజర్ డి. జయ భారతి హాజరై మాట్లాడుతూ, కిషోర్ బాలికల అభివృద్ధి సమాజ అభివృద్ధికి కీలకమని పేర్కొన్నారు. ప్రతి కుటుంబం బాలికల ఆరోగ్యం, విద్యపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అంగన్వాడీ కార్యకర్తలు గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలను మరింత విస్తరించాలని ఆమె పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు, మహిళలు, యువత మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# విజయనగరంలో తమ నూతన కేంద్రాన్ని ప్రారంభించిన ఒయాసిస్ ఫెర్టిలిటీ




**విజయనగరం, మే 06 ( మనం న్యూస్ ) :** భారతదేశంలో అధునాతన సంతానోత్పత్తి సంరక్షణ నెట్‌వర్క్‌లలో ఒకటైన ఒయాసిస్ ఫెర్టిలిటీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా తమ కార్యకలాపాలను మరింతగా విస్తరిస్తూ, విజయనగరంలో తమ నూతన, పూర్తిస్థాయి సంతానోత్పత్తి కేంద్రాన్ని ప్రారంభించినట్లు వెల్లడించింది. గత కొన్నేళ్లుగా,హా రాష్ట్రవ్యాప్తంగా తమ కేంద్రాలతో విస్తృత నెట్‌వర్క్‌ను ఒయాసిస్ ఫెర్టిలిటీ నిర్మిస్తోంది. ఇది నగర , పట్టణాలకు చేరువలోహా దంపతులకు ప్రత్యేకమైన సంతానోత్పత్తి సంరక్షణ సేవలను పొందేందుకు వీలు కల్పిస్తోంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా స్థిరమైన, శాస్త్రీయ ఆధారిత సంతానోత్పత్తి సంరక్షణ సేవలను అందించాలనే నిరంతర నిబద్ధతను విజయనగరం కేంద్రం ప్రతిబింబిస్తుంది. సంతానోత్పత్తి వైద్య ఫలితాలు సకాలంలో జరిగే పరీక్షలు మరియు సరైన వైద్య మార్గదర్శకత్వంతో ముడిపడి ఉంటాయి. ప్రత్యేకమైన సంతానోత్పత్తి సంరక్షణహా కేంద్రాలకు దూరంగా ఉండటం వల్ల అనేక గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో రోగ నిర్ధారణ, చికిత్సలో తరచుగా జాప్యం జరుగుతుంటుంది. విజయనగరం కేంద్రం స్థానికంగా ఈ లోటును పూరించనుంది. డాక్టర్ సంప్రదింపులు, రోగ నిర్ధారణ, మరియు అధునాతన సంతాన సాఫల్య చికిత్సలను ఒకే చోట అందిస్తోంది. దీనివల్ల దంపతులు తమకు చేరువలోనే సంపూర్ణ సంతాన సాఫల్య సంరక్షణను పొందగలరు.హా ఒయాసిస్ ఫెర్టిలిటీ యొక్క శాస్త్ర ఆధారిత విధానాన్ని పునరుద్ఘాటించిన ఆ సంస్థ మెడికల్ డైరెక్టర్, సహ వ్యవస్థాపకురాలు డాక్టర్ దుర్గా జి. రావు మాట్లాడుతూ, "గత 16 సంవత్సరాలుగా నిరూపిత ఆధారిత వైద్యం, నీతివంతమైన క్లినికల్ ప్రోటోకాల్స్, వ్యక్తిగతీకరించిన చికిత్సా మార్గాల ద్వారా ఒయాసిస్ ఫెర్టిలిటీ విశ్వాసాన్ని పెంచుకుంది. విజయనగరంలో మా కేంద్రాన్ని ప్రారంభించడంతో మేము ఈ అనుభవాన్ని మరియు శాస్త్రీయ ఆధారిత విధానాన్ని ఈ ప్రాంతంలోని దంపతులకు విస్తరిస్తున్నాము. తద్వారా వారు సకాలంలో, సరైన సంతాన సాఫల్య సంరక్షణను పొందేలా చూస్తున్నాము అని చెప్పారు.

ఆంధ్రప్రదేశ్‌లో సంతానోత్పత్తి రేట్లు పునఃస్థాపన స్థాయిల కంటే దిగువకు పడిపోయిన తరుణంలో, కుటుంబాలు రెండవ , మూడవ బిడ్డను కనడానికి ప్రోత్సహించే ప్రగతిశీల విధానాలను రాష్ట్ర ప్రభుత్వం తీసుకురావడం సంతోషకరంగా ఉంది. ఈ ప్రయత్నాలకు మద్దతు ఇవ్వడంలో సరైన వైద్య మార్గదర్శకత్వం, సంతానోత్పత్తి సంరక్షణ అవకాశాలను మెరుగుపరచడం అత్యవసరం అవుతుంది"అని అన్నారు.ఈ సందర్భంగా ఒయాసిస్ ఫెర్టిలిటీ సీఈఓ పుష్క రాజ్ షెనాయ్ మాట్లాడుతూ, "ఆంధ్రప్రదేశ్‌లో సంతానోత్పత్తి రేట్లు క్రమంగా తగ్గుతున్నాయి. ముఖ్యంగా మారుమూల ప్రాంతాలలో సకాలంలో సంతానోత్పత్తి పరీక్షలు చేయించుకోవడం ఒక సవాలుగా నిలిచిపోతుంది అన్నారు

# పది ఫలితాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులను సత్కరించిన జెడ్పిటిసి



**భీమునిపట్నం, మే 06 ( మనం న్యూస్ ) :** భీమిలి రూరల్ మండలం లక్ష్మీపురం గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులను జెడ్పిటిసి గాడు వెంకటప్పడు ఘనంగా సత్కరించారు. 558 మార్కులు సాధించిన కరుభుక్త పూర్నెస్, 557 మార్కులు సాధించిన కనకల కృష్ణమనోహర్, 555 మార్కులు సాధించిన కరుభుక్త శ్రావ్య లను జడ్పిటిసి గాడు వెంకటప్పడు సాలువాలుతో సత్కరించి అభినందించారు. లక్ష్మీపురం గ్రామానికి చెందిన కరుబుక్త శ్రావ్య రగ్బీ క్రీడలో జాతీయ స్థాయిలో రాణించడం శుభ పరిమానం అని జడ్పీటీసీ వెంకటప్పడు అభిందిచారు. భవిష్యత్తులో విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థానం అదిరోహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో భీమిలి మండలం తేదేపా క్లస్టర్ కో ఇంచార్జ్ గాడు తాతినాయుడు, తేదేపా నాయకులు కరుబుక్త సన్నిబాబు, మద్దిల సూర్యనారాయణ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఉచిత మెగా కంటి వైద్య శిబిరంకు విశేష స్పందన




**అనకాపల్లి చీడికాడ , మే 06 ( మనం న్యూస్ ) :** అనకాపల్లి జిల్లా చీడికాడ మండలంలోని అక్ర శ్రీ విద్యానికేతన్ లో బుధవారం ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.జిల్లా అంద త్వ నివారణ సంస్థ , శంకర్ ఫౌండేషన్ వైద్యులతో అక్షర శ్రీ విద్యానికేతన్ స్కూల్ ఆధ్యర్యంలో ఉచిత కంటి వైద్యశిభిరం నిర్వహించారు, ఈ శిబిరం లో 75 మంది కంటి రోగులను పరీక్షలు చేయగా 41 మందికి కంటి ఆపరేషన్ ఎంపిక చేసి శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రికి తరలించారు. మిగిలినవారికి కంటి మందులు పంపిణీ చేశారు. వీరిని ప్రత్యేకంగా స్పెషల్లిస్టులు డాక్టర్స్ చే ఆసుపత్రిలో చికిత్స చేయుటకు ఈ శిబిరం నుండి రిఫర్ చేయడం జరిగింది.కంటి ఆపరేషన్ కోసం వెళ్ళు రోగులకు మధ్యాహ్నం ఉచిత భోజనం సదుపాయం అక్సర్ శ్రీ విద్యానికేతన్ కరస్పాండెంట్ మధు ఏర్పాటు చేసారు.ఈ కార్యక్రమంలో కరగాన శివ కుమార్,బొబ్బిలి మధు, బొబ్బిలి పవన్, జానేశ్వర్, శంకర్ ఫౌండేషన్ డాక్టర్ జాక్సన్ , శంకర్ ఫౌండేషన్ క్యాంపు మేనేజర్ ఎం అరుణ్ కుమార్, నర్సింగ్ స్టాఫ్ రేణుక వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్ఎస్ డిపి కుటుంబీకులకు పరామర్శ

**ఆనందపురం, మే 06 ( మనం న్యూస్ ) :** కీర్తిశేషులైన మాజీ మంత్రి అర్ఎస్‌డీపీఎన్ రాజు కుటుంబానికి పార్టీ నేతలు సానుభూతి తెలిపారు. పాండ్రంగి గ్రామంలోని కీర్తిశేషులైన మాజీ మంత్రివర్యులు అర్ఎస్‌డీపీఎన్ రాజు స్వగృహాన్ని విశాఖ పార్లమెంటు అధ్యక్షులు చోడే వెంకట పట్టాభిరామ్ సందర్శించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఇటీవల జరిగిన ఆయన మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, నాలుగు సార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించిన అర్ఎస్‌డీపీఎన్ రాజు ఎన్టీఆర్ కేబినెట్‌లో మంత్రిగా సేవలందించి పార్టీ అభివృద్ధికి విశేష కృషి చేశారు. నిజాయితీ, నిబద్ధత కలిగిన నాయకుడిగా ఆయన చిరస్మరణీయుడిగా నిలిచిపోతారని నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంటు ఉపాధ్యక్షురాలు బమ్మిడి ఉమ తెలుగు రైతు అధ్యక్షుడు డి.ఎ.ఎన్ రాజు, జిల్లా పార్టీ కార్యదర్శి బోర అప్పలసూరి, పద్మనాభం మండల పార్టీ కార్యదర్శి మహంతి అప్పలరమణ (శ్రీనివాసరావు), అల్లూరి చిత్ర నిర్మాత సత్యనారాయణ రాజు, కాటమయ్య చెరువు మాజీ అధ్యక్షుడు వెన్ని అప్పలరాజు, పల్లంటి పాపారావు, వెన్ని అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# సింహాచలేసుని దర్శించుకున్న ప్రభుత్వ జాయింట్ సెక్రటరీ గోపాలకృష్ణ రోణంకి



**సింహాచలం, మే 06 ( మనం న్యూస్ ) :** సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారిని బుధవారం ఉదయం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ జాయింట్ సెక్రటరీ గోపాలకృష్ణ రోణంకి, తమ కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణానికి చేరుకున్న వీరికి దేవస్థానం పర్యవేక్షణ అధికారి కె. వెంకటేశ్వరరావు సాదరం గా స్వాగతం పలికారు. ముందు గా అధికారులు వేద పండితుల సమక్షంలో గోపాలకృష్ణ తమ కుటుంబ సభ్యులతో కలిసి అత్యంత మహిమాన్వితమైన "కప్పస్తంభ మును" ఆలింగనం చేసు కున్నారు. అనంతరం గర్భాల యంలోని శ్రీ వరాహ లక్ష్మీనర సింహ స్వామి వారిని దర్శించుకుని దర్శనం అనం తరం ఆలయ మండపం లో వేద పం డితులు వారికి వేద ఆశీర్వచనం అందజేశారు. పర్య వేక్షణ అధికారి కె. వెంకటేశ్వర రావు స్వామి వారి శేష వస్త్రంతో జాయింట్ సెక్రటరీ ని సత్కరిం చి, స్వామి వారి ప్రసాదాలను అంద జేశారు.



# ఉత్తరాంధ్ర వాసులు చిరకాల కల నెరవేరింది

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివీఎస్ మాధవన్

**విశాఖపట్నం , మే 06 ( మనం న్యూస్ ) :** ఉత్తరాంధ్రవాసుల చిరకాల నెరవేరిం దని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎస్ మాధవ్ అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత యూపీఏ ప్రభుత్వం రాష్ట్ర విభజన సమయంలో రైల్వే జోన్ ఖచ్చితంగా ఇవ్వాలి అని చట్టంలో పెట్టలేదనీ,కేవలం పరిశీలిం చాలని మాత్రమే ఉందన్నారు. నేను యువ నాయకుడు గా ఉన్న సమయం నుంచి విశాఖ రైల్వే జోన్ కోసం పోరా టం చేసామని తెలియ జేశారు. ఆ సంద ర్భంగా తనపై కేసులు కూడా పెట్టారని తెలియజేశారు. విశాఖ రైల్వే జోన్ విషయం విభజన చక్రంలో పొందు పరచాల్సిందిగా పార్లమెంటులో ఒక్క భారతీయ జనతా పార్టీ మాత్రమే ఆ సమయంలో మాట్లాడిందన్నారు. విశాఖ రైల్వే జోన్ విషయంలో మిగతా ఏ పార్టీలు ఆ సమయంలో మద్దతు తెలప లేదన్నారు. గత రైల్వే మంత్రి సురేష్ ప్రభు ను ఆంధ్ర బిజెపి నాయకులు కలవడం జరిగింది. ఆ సమయంలో ఆయన విశాఖ రైల్వే జోన్ సుముఖత వ్యక్తం చేశారని తెలియజేశారు. వెంకయ్య నాయుడు కేంద్ర మంత్రి గా ఉన్న సమయంలో కేంద్రం లో జోన్ కోసం కృషి చేసారు .2019 లో రైల్వే జోన్ ప్రకటించారు. అనేక సంవత్సరాల కృషి రైల్వే జోన్




ఏర్పాటు. తెలంగాణ ఇవ్వడం సులువు, రైల్వే జోన్ ఇవ్వడం కంటే అనిపీయూష్ గోయల్ చెప్పేవారు అని తెలియజేసారు. రైల్వే జోన్ కార్యాలయానికి విశాఖ లో 52.25 ఏకరాలు ఇచ్చాం. భోగాపురం ఎయిర్ పోర్ట్ వచ్చాకా కొత్త వలస కీలక స్టేషన్ గా మారుతోంది,రాష్ట్రంలో 87 స్టేషన్ లను అభివృద్ధి చేస్తుతున్నారు . దీని ద్వారా మరిన్ని ఉద్యోగాయాలు రావాలిదేశంలో స్వచ్ఛమైన స్టేషన్ గా విశాఖ స్టేషన్ గుర్తింపు పొందింది. అరకు స్టేషన్ అనంతరం ఒడిశా ప్రాంతాలు ఉన్నాయి. కనుక ఒడిశా రాయగడ డివిజన్ లో కలిసింది. ఇచ్ఛాపురం కలవడం మంచి ప్రయోజనాలు ఉంటాయి. వైసిపి ,వామపక్షాలకు బుర్ర లేదు. అందుకే మంచి చేసిన మాట్లాడటం లేదు. నరసాపురం లైన్ అభివృద్ధి చేయాలి. అమలాపురం మీదుగా రైల్ నడవాలి. విశాఖ నుంచి హైద్రాబాద్ కి డైరెక్ట్ లైన్ ఉంటే అభివృద్ధి అవుతుంది. ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలుపై మమత బెనర్జీ రాహుల్ గాంధీ మాత్రమే వ్యతిరేకంగా మాట్లాడుతున్నారు. 50 ఏళ్ల లో హింస లేకుండా పశ్చిమ బెంగాల్లో జరిగిన ఎన్నికలు ఇవే. బిజెపి ఆవిర్భావం పశ్చిమ బెంగాల్ జరిగింది. కనుక శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ కల .నేడు నిజమైంది. బంగ్లా దేశ్ ఎప్పటికి ఈస్ట్ పాకిస్తాన్, తమిళనాడు లో టి వి కె ని స్వాగతిస్తున్నాము ద్రవిడ రాజకీయాలకు బ్రేక్ పడిందనీ, ఈ నెల 10 తరవాత మార్పు వస్తుందనీ,త్వరలో తెలంగాణ ,కర్ణాటక ఎన్నికల్లో కూడా బిజెపి వస్తుందనీ ప్రధాని నరేంద్ర మోదీ ర్యాలీ కి సన్నాహాలు చేస్తున్నారన్నారు

# ఈకెవైసి ప్రక్రియను వెంటనే పూర్తి చేసుకోవాలి : జాయింట్ కలెక్టర్ సి.యస్వంత్ కుమార్ రెడ్డి



**పార్వతీపురం , మే 06 ( మనం న్యూస్ ) :** బలిజిపేట మండలంలోని బుధవారం వెంగళాపురం గ్రామంలో సాగుతున్న పట్టాదార్ పాస్ పుస్తకాల నమోదు ప్రక్రియను బుధవారం జాయింట్ కలెక్టర్ సి. యస్వంత్ కుమార్ రెడ్డి పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం భూ రికార్డుల ప్రక్షాళనలో భాగంగా చేపట్టిన ఈ ప్రక్రియ ద్వారా ప్రతి రైతుకు సంబంధించిన భూమి వివరాలను ఆధార్‌తో అనుసంధానం చేస్తున్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ వెంగళాపురం గ్రామ సచివాలయ పరిధిలో జరుగుతున్న నమోదు తీరును పర్యవేక్షించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ కె వై సి పూర్తి చేయడం ద్వారా రైతులకు అందే ప్రభుత్వ పథకాలు, పెట్టుబడి సాయం మరియు బ్యాంక్ రుణాలు ఎటువంటి అవకతవకలు లేకుండా నేరుగా అందుతాయని తెలిపారు. గ్రామంలో పెండింగ్‌లో ఉన్న ప్రతి ఒక్క రైతు తమ పాస్ పుస్తకాలకు సంబంధించి ఈ కె వై సి ప్రక్రియను వెంటనే పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ ప్రక్రియలో రైతులకు ఎటువంటి సాంకేతిక ఇబ్బందులు కలగకుండా చూడాలని, నిర్ణీత గడువు లోగా వంద శాతం నమోదు పూర్తి చేయాలని రెవెన్యూ, సచివాలయ సిబ్బంది దిని ఆదేశించారు. భూమి రికార్డుల విషయంలో ఏవైనా సందేహాలుంటే వెంటనే సంబంధిత అధికారులను సంప్రదించి సరిచేసు కోవాలని రైతులకు సూచించారు. ఈ పర్యటనలో మండల తహసీల్దార్, రెవెన్యూ, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

# కెకె లైన్, అరకు-కోరాపుట్ లేని విశాఖ రైల్వే జోన్‌తో తీవ్ర నష్టం : కె.కె. రాజు

**విశాఖ సిటీ , మే 06 ( మనం న్యూస్ ) :** కొత్తవలస-కిరండూల్ (కేకే )లైన్ లేకుండా విశాఖ రైల్వే జోన్ ప్రకటించడం చనిపోయిన బిడ్డను చేతిలో పెట్టినట్టుగా ఉందని, ఒడిశాలో బీజేపీ బలోపేతం కోసం ఏపీకి అన్యాయం చేస్తుంటే చంద్రబాబు నోరెత్తడం లేదని వైయస్సార్సీపీ విశాఖ జిల్లా అధ్యక్షుడు కె.కె. రాజు మండిపడ్డారు. విశాఖలోని పార్టీ సిటీ కార్యాలయంలో మీడియాతో మాట్లా డుతూ, చంద్రబాబు అసమర్థ, స్వార్థపూరిత విధా నాల కారణంగా విశాఖతోపాటు ఉత్తరాంధ్ర ప్రాంతం తీవ్రంగా నష్టపోతోందని ఆరోపించారు. కెకె లైన్ లేని జోన్‌హా విశాఖ రైల్వే జోన్ గుదిబండ అవుతుందన్నారు. 446 కి.మీ. పొడవైన కెకె లైన్ ఐరన్ ఓర్, మాంగనీస్, బాక్సైట్ రవాణాకు ప్రధాన మార్గం. వాల్తేరు డివిజన్ ఆదాయానికి ఇదే కీలకం. కెకె లైన్, అరకు, కోరాపుట్ వంటి టూరిజం ప్రాంతాలు లేకుండా ప్రకటించిన విశాఖ రైల్వే జోన్ రాష్ట్రానికి గుదిబండగా మారుతుందని హెచ్చరిం చారు. విభజన హామీకిహా కేంద్ర బిజెపి ప్రభుత్వం విభజన చట్టంలో ఇచ్చిన రైల్వే జోన్ హామీకి తూట్లు పొడుస్తుంటే, కూటమి ఎంపీలు స్వీట్లు పం చుకుని సంబరాలు చేసుకోవడం సిగ్గుచేటన్నారు. అమరా వతి రాజధాని కోసం విశాఖను పణంగా పెట్టారని విమర్శించారు. చంద్రబాబుకి అమరావతి రియల్ ఎస్టేట్ వ్యాపారమే ముఖ్యమా? అమరావతి కోసం



విశాఖ అభివృద్ధిని పణంగా పెడుతున్నాడన్నారు. విశాఖ కేంద్రంగా ఉ త్తరాంధ్ర అభివృద్ధి చెందితే అమరావతిలో రియల్ ఎస్టేట్ వ్యాపారం కుప్పకూలిపోతుందని చంద్రబాబు భయమని విమర్శించారు. కెకె లైన్‌తో కూడిన విశాఖ రైల్వే జోన్ ఏర్పాటు కోసం వైయస్సార్సీపీ ఉద్యమిస్తుందని, విశాఖ అభివృద్ధిని కోరుకునే ఉత్తరాంధ్ర కూటమి నాయకులు తమతో కలిసి రావాలని పిలుపునిచ్చారు. లక్ష ఉద్యోగాల హామీ ఏదని కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. లోకేష్ 9 కంపెనీలకు శంకుస్థాపన చేసి ఏడాదిలో లక్ష ఉద్యోగాలు ఇస్తామన్నారు. కానీ ఇప్పటివరకు కనీసం వంద ఉద్యోగాలు కూడా ఇవ్వలేదు. వేల కోట్ల విలువైన భూములను బినామీలకు కట్టబెడుతున్నారని ఆరోపించారు. 2014లో ఇచ్చిన హామీలో ఇంతవరకు అమలు కాలేదని, 2014 ఎన్నికల్లో టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో విశాఖ రైల్వే జోన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. 2019లో వైయస్సార్సీపీ ప్రభుత్వం కేంద్రంతో మాట్లాడి స్థలం కేటాయించిందని తెలిపారు. ఈ సమావేశంలో నియోజకవర్గ సమన్వయకర్త తిప్పల శ్రీనివాస్, దేవన్ రెడ్డి, మొల్లి అప్పారావు, జిల్లా పార్టీ కార్యాలయ పర్యవేక్షకులు రవి రెడ్డి, డిప్యూటీ మేయర్ కట్టమూరి సతీష్, రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి కొండా రాజీవ్ గాంధీ, మాజీ జిల్లా ప్రచార విభాగం అధ్యక్షులు జీలకర్ర నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.